



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 296 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 13 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## ఈ నెల 15న శుభాంశు శుక్లా రాక

- తొలుత 7 రోజులపాటు క్వారంటైన్‌లో
- ఆ తర్వాతే బాహ్య ప్రపంచంలోకి
- శుభాంశు శుక్లాతోపాటు ఇతర వ్యోమగాములు భూమికిపైకి తిరిగివచ్చిన తర్వాత వారం రోజులపాటు క్వారంటైన్‌లో




## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి

- గత 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించింది
- "సంక్షేమ పథకాల ద్వారా మా ప్రభుత్వం పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించింది
- 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్లు అందించింది
- రూఫ్‌టాప్ సోలార్ వంటి కార్యక్రమాలతో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది.

## 15 నాటికి జాబితాలు

# సిద్ధం చేయండి

### నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం ఆదేశం



**అమరావతి**

రాష్ట్రంలో ఆలయ కమిటీలు, మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) ఛైర్‌పర్సన్లు, సభ్యుల పోస్టులకు అభ్యర్థుల ఎంపికను ఈ నెల 15లోగా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గడువు నిర్దేశించారు. ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను వారం, పది రోజుల్లోపే భర్తీ చేయాలని ఆదేశాలిచ్చారు. ఇప్పటికే ఈ పదవుల కోసం ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ప్రతిపాదించిన పేర్లను తెదేపా కార్యాలయంలో వడపోస్తున్నారు. ఎన్నికల సమయంలో కుదిరిన అవగాహన ప్రకారం తెదేపా, జనసేన, భాజపా మధ్య నామినేటెడ్ పదవుల పంపిణీ జరుగుతుంది. కూటమి పార్టీల ఎమ్మెల్యేల నుంచీ జాబితాలు తీసుకున్నారు. రాష్ట్రంలో 900 దేవాలయాలకు ఛైర్మన్లు, కమిటీ సభ్యుల్ని నియమించాలి. మార్కెట్ కమిటీల్లోనూ చాలావరకు భర్తీచేయాలి. రాష్ట్రంలోని 2028 పీఏసీఎస్‌లకు గాను ఇటీవలే 491 సొసైటీలకు ఛైర్మన్, ఇద్దరు సభ్యులతో కమిటీలను నియమించారు. మిగతా వాటికి త్వరలోనే కమిటీలు వేయనున్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్ర, శనివారాల్లో పలువురు ఎమ్మెల్యేలతో ఇదే విషయమై ఫోన్‌లో చర్చించారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన జాబితాలతో పాటు ఐవీఆర్ఎస్ ద్వారా కార్యకర్తల అభిప్రాయం సేకరించాక తుది జాబితాల్ని ఖరారు చేయనున్నారు

## పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?



- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి.
- ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు
- కానీ, దురదృష్టశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ దొందూ దొందే



- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- భాజపా నేతృత్వంలోని ఎన్‌డీయే మాత్రమే కేరళ ప్రగతికి బాటలు వేయగలదు
- దక్షిణాదిని బలోపేతం చేయకుండా వికసిత భారతాన్ని సాధించడం సాధ్యం కాదు

## గోదారి పోటెత్తింది.. కృష్ణకు రంగేసింది!



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా గలగలమంటూ గోదారి జలాలు వచ్చి కలుస్తుండటంతో బిరబిరా పారే కృష్ణా నది రంగు మారుతోంది. పోలవరం నుంచి గోదావరి జలాలు శనివారం ఉదయానికి ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరడంతో లేత నీలిరంగులోని కృష్ణా జలాలు ఎరుపు రంగు సంతరించుకున్నాయి. ఏలూరు, బందరు కాల్వలకు వెళ్లే సాగునీరు సైతం ఇదే రంగుతో పరవళ్లు తొక్కుతూ కనిపించింది. కృష్ణా నది ఒక్కసారిగా గోదారి ప్రవాహాన్ని తలపించడంతో విజయవాడ నగరవాసులు పవిత్ర సంగమాన్ని సందర్శిస్తున్నారు. మరోవైపు నగర శివారులో పోలవరం కుడి కాలువలో పట్టిసీమ ప్రవాహ అందాలు ఆకట్టుకుంటున్నాయి. చుట్టూ పచ్చని కొండల మధ్య ప్రవహిస్తున్న ఈ కాలువ ఒంపుసొంపులను చూసేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా పోలవరం కుడి కాలువకు ఈ నెల 3న నీటిని విడుదల చేయగా దాదాపు వారం రోజుల పాటు 177 కి.మీ. ప్రయాణించి ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణానదిలో కలిశాయి.



## జనసేన నుంచి శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత బహిష్కరణ

- ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయి
- ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది.
- గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు జనసేన హై కమాండ్ తెలిపింది.

## ఒక ఆడియో.. పలు ప్రశ్నలు



- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరిన్ని చిక్కుముడులు
- ఉద్దేశపూర్వకంగా ఫ్యూయల్ స్విచ్‌ను ఆఫ్ చేశారా?
- తరువాత గమనించి మళ్లీ వెంటనే ఆన్ చేశారా?
- పూర్తి ఆడియో విడుదల చేయకపోవడంపై అనుమానాలు

# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

గుంటూరు: ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వ యంత్రాంగంతో అణిచివేస్తున్న చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఆయన సుదీర్ఘమైన ఓ పోస్ట్ ఉంచారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కుతో పాటు, నిరసన వ్యక్తం చేయడం అనేవి ఒక పునాది వంటివి. ప్రజలు తమ సమస్యలు ప్రస్తావించి, వాటి పరిష్కారం కోరడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, దురదృష్టశాత్తూ మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కులను, చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తోంది. పోలీసు యంత్రాంగాన్ని, వారి అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే గొంతుకలను నిర్దాక్షిణ్యంగా నొక్కేస్తున్నారు. అది ఏ స్థాయికి చేరిందంటే, అసలు మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక నియంతృత్వంలోనా? అనే సందేహం కలుగుతోంది'. 'ప్రజలు తమ సమస్యలు లేవనెత్తినా, వారికి మద్దతుగా విపక్షం గళం విప్పినా ప్రభుత్వం సహించడం లేదు. దారుణంగా వేధిస్తున్నారు. లేని కేసులు సృష్టిస్తూ వారి గళాన్ని నొక్కడంతో పాటు, అసలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారే ఉండకూడదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్రంలో ఏ ఒక్కరిని కూడా ఈ ప్రభుత్వం విడిచిపెట్టడం లేదు. అలా ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌర హక్కులకు తీవ్ర భంగం కలిగిస్తున్నారు'.

'దీని వెనక ఉన్న ప్రధాన ఉద్దేశం ఒక్కటే. ఒక పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించడంతో పాటు, ప్రతిపక్షం అనేది లేకుండా చేయాలి. అలాగే ప్రశ్నించే ఏ గొంతుకా ఉండొద్దు'. అదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఆ దిశలో ఈ ప్రభుత్వం చేసిన, చేస్తున్న చర్యలు. పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్యాన్నే అణిచి వేసేలా వ్యవహరిస్తున్న తీరు.. వివరాలు చూస్తే..

**ఫిబ్రవరి 19, 2025. గుంటూరు మిర్చియార్డు.**

దారుణంగా ధరలు పతనం కావడంతో, మిర్చి రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకుని, వారిని పరామర్శించేందుకు గుంటూరు మిర్చియార్డును సందర్శించాను. మిర్చి ధరలు రూ.27 వేల నుంచి ఏకంగా రూ.8 వేలకు పడిపోయాయి. ఆ



పరిస్థితుల్లో నేను గుంటూరు మిర్చియార్డు సందర్శించి, ఆ రైతులను పరామర్శిస్తే కేసు నమోదు చేశారు.

**ఏప్రిల్ 8, 2025. శ్రీ సత్యసాయి జిల్లా. రామగిరి.**

'టీడీపీ మూకల చేతిలో దారుణహత్యకు గురైన మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో పర్యటించాను. దానిపైనా కేసు నమోదు చేశారు. వైయస్సార్‌సీపీ రాప్తాడు నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైనా కేసు పెట్టారు.

**జూన్ 11. 2025. ప్రకాశం జిల్లా పొదిలి.**

'ఏ మాత్రం గిట్టుబాటు ధర లేక నానా ఇక్కట్లు పడుతున్న పొగాకు రైతులను పరామర్శకు వెళ్తే ఏకంగా మూడు కేసులు నమోదు చేశారు. పొగాకు బోర్డు సూచన మేరకు రైతులు 20 శాతం పొగాకు ఎక్కువ సాగు చేశారు. కానీ, ధరలు మాత్రం దారుణంగా పతనమయ్యాయి. ఈ పరిస్థితుల్లో నేను పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 3 కేసులు పెట్టారు. 15 మంది రైతులను జైళ్లకు పంపడంతో పాటు, నలుగురిని అరెస్టు చేశారు. చివరకు న్యాయస్థానం కూడా ఈ చర్యను తప్పు బట్టింది.

**జూన్ 18, 2025. పల్నాడు జిల్లా సత్తెనపల్లి.**

'గత ఏడాది ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పోలీసుల దారుణ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న మా పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్తే, అక్కడా కేసులు నమోదు చేశారు. 5 కేసులు నమోదు చేయడంతో పాటు, ఏకంగా 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్లు ప్రదర్శించిన ఇద్దరిని అరెస్టు చేశారు.

**జూలై 9, 2025. బంగారుపాళ్యం. చిత్తూరు జిల్లా.**

'ఏ మాత్రం కొనుగోళ్లు లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన తోతాపురి మామిడి రైతులను పరామర్శించేందుకు చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలోని మార్కెట్‌యార్డును సందర్శిస్తే.. అక్కడా ఏకంగా 5 కేసులు నమోదు చేశారు. 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజులు గడిచినా, వారి అరెస్టు చూపలేదు. కోర్టులో ప్రవేశపెట్టలేదు. వారంతా ఇంకా పోలీసుల అదుపులోనే ఉన్నారు.

**రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైఎస్ జగన్ ఆగ్రహం**

'ప్రతి కేసుకు సంబంధించి ఒక ముగ్గురు, నలుగురి పేర్లు పెట్టి.. ఇంకా ఇతరులు అని రాస్తున్నారు. ఆ విధంగా తాము టార్గెట్ పెట్టుకున్న వారిని ఆ తర్వాత ఆ కేసులో జోడిస్తున్నారు. నా ప్రతి పర్యటనలో కూడా ప్రజలెవ్వరూ రాకుండా, తీవ్ర నిర్బంధం విధిస్తున్నారు. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు నోటీసులు జారీ చేయడమే కాకుండా, వారిని ముందస్తుగా హౌజ్ అరెస్ట్ చేస్తున్నారు. చివరకు రైతులను కూడా ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. వారు రాకుండా నియంత్రించే కుట్ర చేస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ చెక్‌పోస్టులు పెట్టి, అడ్డుకుంటున్నారు'.

రాష్ట్రంలో ఉన్నది ఒకే ఒక విపక్షం. ప్రజా సమస్యలపై పోరాడేది కూడా విపక్షమే. కానీ మా పార్టీని కూడా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ.. అణిచివేసే ప్రయత్నాన్ని సీఎం చంద్రబాబుగారు నిరంతరం కొనసాగిస్తున్నారు. లేని కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, ఆ విధంగా దారుణంగా వేధించడం పరిపాటిగా మారింది. ఆ విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించడమే కాకుండా, వాయిస్‌లెస్ పీపుల్ వాయిస్‌ను నొక్కేస్తున్నారు'. విధంగా అడ్డగోలు హామీలిచ్చి, ఏవీ అమలు చేయకుండా ఉన్న తమను ఎవరూ ప్రశ్నించకూడదు. వాటిపై ఎవరూ మాట్లాడకూడదు అనే విధంగా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరిస్తోంది

# రచ్చగా మారుతున్న మామిడి ధర



తిరుపతి : మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైతకు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది. ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది. ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది. చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

## ఓర్వకల్లు కారిడార్ కు గ్రీన్ సిగ్నల్

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్ నోడ్ కోసం తుది మాస్టర్ ప్లాన్‌ను సోమవారం ప్రకటించింది. ఈ మాస్టర్ ప్లాన్ 9,719 ఎకరాల భూమిని కవర్ చేస్తుంది. ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, మొత్తం భూమిలో 52 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఈ తుది మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపింది."ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కారిడార్ అథారిటీ ఆమోదించిన విధంగా, లోని ఓర్వకల్ నోడ్‌కు సంబంధించిన 9,718.84 ఎకరాలతుది మాస్టర్ ప్లాన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా ప్రచురిస్తోంది" అని యువరాజ్ జీవోలో పేర్కొన్నారు. ఓర్వకల్ నోడ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం మొదటి దశలో 1,424 ఎకరాలు, రెండో దశలో 3,594 ఎకరాలు, మూడో దశలో 5,017 ఎకరాలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన భూమిని రవాణా, నివాస, వాణిజ్య, ప్రభుత్వ, సెమీ-పబ్లిక్ ప్రాంతాలు, పబ్లిక్ యుటిలిటీలు, రోడ్లు, గ్రీన్ ఏరియాలు, వాటర్‌బాడీలు వంటి మౌలిక సదుపాయాల కోసం దాదాపు సమాన దశల్లో ఉపయోగించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉంటుంది. ఇది దేశంలోని మధ్య ప్రాంతాలను దక్షిణ ప్రాంతాలతో కలుపుతుంది.

## ఈనెల 15 16 సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## జనసేన నుంచి శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత బహిష్కరణ

**శ్రీకాళహస్తి:** జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతను ఆ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది.

**ఏం జరిగిందంటే..**

కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ (రాయుడు)(24) చెన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.

## మళ్లీ సీనియర్లకు కాల్

-మొదటిపేజీ తరువాయి

అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు. మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుర్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళ్లు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

## జరా భద్రం... నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

**తిరుపతి :** తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్‌ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. ఆరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు. గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదిరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి ఆరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## తాడిపత్రిలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్

**అనంతపురం :** అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం తలారి చెరువు సమీపంలో అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం అధికారులు భూములను పరిశీలిస్తున్నారు. అనంతపురం జిల్లాలో అరటి ఉత్పత్తి నాణ్యతను పెంచడానికి, తాడిపత్రి ప్రాంతంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, సారవంతమైన నేల, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుని అరటి టిష్యూ కల్చర్ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. అరటి పరిశోధన కేంద్రాన్ని స్థాపించడానికి అనువైన భూమిని గుర్తించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తాడిపత్రి మండలం తలారి చెరువు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయనతో పాటు ఃబూఒ (భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్)ప్రతినిధి పరేష్ దేశాయ్, ఆర్అండ్‌డీ ప్రతినిధి జయప్రకాష్‌తోపాటుగా పలువురు అధికారులు ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ ప్రాంతంలో పంట ఉత్పత్తికి అవసరమైన సారవంతమైన నేల, నీటి వనరులు, రవాణా సౌకర్యాల గురించి కలెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. భారతదేశం అంతటా పంట విత్తనాల అభివృద్ధికి తోడ్పడటానికి, అరటి టిష్యూ కల్చర్ పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారించడానికి, కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే ఃబూఒ ఆధ్వర్యంలో అరటి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. అనంతపురం జిల్లాలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు దీని కోసం ప్రతిపాదన పంపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, కేంద్ర సంస్థ అవసరాలకు అనుగుణంగా అత్యంత అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించడానికి అనంతపురం జిల్లా కలెక్టర్ అనేక ప్రదేశాలను సందర్శించారు. 50 ఎకరాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నట్టుగా కలెక్టర్చెప్పారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com






- నాలుగు రోజుల్లో కేసును సేదించిన రామచంద్రాపురం పోలీసులు
- ముద్దాయి దగ్గర నుంచి 50 లక్షల విలువగల
- 463 గ్రాములు బంగారం స్వాధీనం
- పోలీసులను అభినందించిన ఎస్పి బి కృష్ణారావు

# ఇంటి దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం పట్టణంలో రామదుర్గ వీధిలో దొంగతనానికి పాల్పడ్డ ముద్దాయినిఅరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దొంగిలించిన సొత్తును రికవరీ చేశారు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గత నాలుగు రోజులు క్రితం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ లో తన ఇంటిలో దొంగతనం జరిగిందని రామచంద్రాపురం జడ్పీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దొంతం శెట్టి శ్రీనివాస్ రామదుర్గా వీధి శోభా హాస్పిటల్ వెనక నివాసం ఉంటున్నారని ఈ నెల మూడో తేదీ దొంతం శెట్టి శ్రీనివాస్ తనభార్య అనారోగ్యం తో బాధపడుతుండగా విశాఖ పట్నం వెళ్ళి 7వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా తన భార్య కి సహాయకురాలుగా ఉన్న ఆమె మరికొందరు ఇంటి తలుపు ను స్క్రూ డ్రైవర్ తో తెరచి తలుపు హ్యాండిల్ తీసివేసి ఇంటి లోపలికి ప్రవేశించారని ఇంటిలో 50 లక్షల బంగారం ఆభరణాలను దొంగిలించినట్లు ఫిర్యాదులో తెలిపారు పోలీసులు రంగంలో దిగి దర్యాప్తు చేయగా దేవగుప్తం వీరభద్రరావు పై అనుమానం వచ్చి అతనిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఇంటిగుట్టు బయటపడింది బంగారం గుట్టు రట్టయింది అతని వద్ద నుంచి దొంగిలించిన చోరీ సొత్తు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి వెల్లడించారు రామచంద్రాపురం డిఎస్పి రఘువీర్ నేతృత్వంలో సీఐ వెంకటనారాయణ క్రైమ్ సిఐ గజేంద్ర కుమార్



రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు ఏఎస్ఐ బాలకృష్ణ హెడ్ కానిస్టేబుల్ వీరబాబు కానిస్టేబుల్ సూరిబాబు ఏసుబాబు లావరాజు అర్జున్ జాఫర్ హుస్సేన్ చాకచక్యంగా నేరాన్ని ఛేదించిన వారిని అభినందిస్తూ నగదు బహుమతి ఎస్పీ అందించారు



## చరిత్ర సృష్టించిన శుబ్‌మన్ గిల్..
# కోహ్లి ఆల్‌టైమ్ రికార్డు బద్దలు

టీమిండియా నయా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డ మీద ఓ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా కెప్టెన్‌గా అరుదైన ఘనత సాధించాడు. ఈ క్రమంలో భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లి పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును గిల్ బద్దలు కొట్టాడు. ాగా టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టులు ఆడేందుకు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

**టెస్టు సారథిగా అరంగేట్రంలోనే సెంచరీ**

ఇక ఈ సిరీస్ ద్వారానే టీమిండియా టెస్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ తన ప్రయాణం మొదలుపెట్టాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ కీలకమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి భారీ శతకం (147) సాధించాడు. తద్వారా టెస్టు జట్టు సారథిగా తొలి ప్రయత్నంలోనే సెంచరీ చేసి అనేక రికార్డులను గిల్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక అదే మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో గిల్ కేవలం ఎనిమిది పరుగులు మాత్రమే చేసి నిష్క్రమించాడు. అయితే, ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో మాత్రం గిల్ తన విశ్వరూపం చూపించాడు.

**డబుల్ సెంచరీ, శతకంతో చెలరేగి**




తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా భారీ డబుల్ సెంచరీ (269)తో దుమ్మురేపిన ప్రిన్స్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత శతకం (161) సాధించాడు. తద్వారా ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత ఆటగాడు, కెప్టెన్‌గా గిల్ కోహ్లి పేరిట ఉన్న రికార్డును తిరగరాశాడు. ఇక తాజాగా లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో గిల్ స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 44 బంతులు ఎదుర్కొన్న కెప్టెన్ సాబ్.. రెండు ఫోర్ల సాయంతో కేవలం 16 పరుగులే రాబట్టాడు. శుక్రవారం నాటి రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ పెవిలియన్ చేరాడు.

**ఆసియా తొలి కెప్టెన్‌గా..**

అయితే, మూడో టెస్టులో గిల్ విఫలమైనప్పటికీ.. అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటికి ఐదు ఇన్నింగ్స్ మాత్రమే ఆడిన గిల్ ఏకంగా 601 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ గడ్డ మీద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా తొలి కెప్టెన్‌గా గిల్ ప్రపంచ రికార్డు సాధించాడు. అంతకుముందు కోహ్లి పేరిట ఈ రికార్డు ఉండేది.

ఇంగ్లండ్ గడ్డ మీద ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా కెప్టెన్లు వీరే

శుబ్‌మన్ గిల్ (ఇండియా)- 601లి రన్స్- 2025లో..
విరాట్ కోహ్లి (ఇండియా)- 593 రన్స్- 2018లో..
మహ్మద్ అజారుద్దీన్ (ఇండియా)- 426 రన్స్- 1990లో..
జావేద్ మియాందాద్ (పాకిస్తాన్)- 364 రన్స్- 1992లో..
సౌరవ్ గంగూలీ (ఇండియా)- 351 రన్స్- 2002లో...

ఇక ఓవరాల్‌గా ఇంగ్లండ్ గడ్డ మీద ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన కెప్టెన్ల జాబితాలో... గిల్ మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజం అలెన్ బోర్డర్ (597)ను గిల్ అధిగమించాడు. ఇక ఈ లిస్టులో గ్యారీ సోబర్స్ (722), గ్రేమ్ స్మిత్ (714) గిల్ కంటే ముందు వరుసలో ఉన్నారు.

## కేఎల్ రాహుల్, గిల్ తప్పుల వల్లే ఇలా జరిగింది:
## ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం

కేఎల్ రాహుల్ పొరపాటుతో పాటు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తీసుకున్న నిర్ణయం వల్లే ప్రత్యర్థిని నామమాత్రపు స్కోరుకు నిలువరించే వీలు లేకపోయిందని ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. కాగా లార్డ్స్ వేదికగా భారత్- ఇంగ్లండ్ మధ్య గురువారం మూడో టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు తొలుత బ్యాటింగ్ చేసి.. మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే, 251/4 ఓవర్‌నైట్ స్కోరుతో శుక్రవారం నాటి రెండో రోజు ఆట మొదలుపెట్టిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. బెన్ స్టోక్స్ (44), క్రిస్ వోక్స్ (0), సెంచరీ వీరుడు జో రూట్ (104)లను భారత పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా త్వరత్వరగానే పెవిలియన్ చేర్చాడు. ఇలాంటి దశలో వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ (51), టెయిలెండర్ బ్రైడన్ కార్స్ (56) అద్భుత హాఫ్ సెంచరీలతో చెలరేగి.. జట్టుకు మెరుగైన స్కోరు అందించారు. నిజానికి జేమీ స్మిత్ ఐదు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేశాడు. మరోవైపు.. రెండో రోజు ఆటలో కేవలం 63 డెలివరీలు సంధించిన తర్వాతనే బంతిని




మార్చాలంటూ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ పట్టుబట్టాడు. అప్పటికి బుమ్రా ఆ బంతితో బాగానే రాణిస్తున్నా.. గిల్ అంపైర్‌తో వాదనకు దిగి మరీ బంతిని మార్పించాడు. అయితే, దురదృష్టవశాత్తూ పాత బంతి కంటే అంపైర్ ఇచ్చిన కొత్త బంతి మరింత వాడినదానిలా ఉండటంతో టీమిండియాకు షాక్ తగిలింది. మొమెంటమ్ మారిపోయింది. ఈ నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.. "రెండోరోజు టీమిండియా చేసిన రెండు తప్పిదాల వల్ల ఇంగ్లండ్‌ను త్వరగా ఆలౌట్ చేసే అవకాశం చేజారింది. కేఎల్ రాహుల్ జేమీ స్మిత్ క్యాచ్ జారవిడవడమే అన్నిటికంటే పెద్ద తప్పు. అక్కడే మ్యాచ్ స్వరూపం మారిపోయింది. స్మిత్ ఐదు పరుగుల వద్ద ఉన్నపుడు రాహుల్ క్యాచ్ మిస్ చేశాడు. ఆ తర్వాత అతడు బ్రైడన్ కార్స్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. ఒకవేళ రాహుల్ గనుక అప్పుడే క్యాచ్ అందుకుని ఉంటే ఇలా జరిగేది కాదు. ఇక రెండోది... అసలు బంతిని మార్చమని ఎందుకు అడిగారో అర్థం కాలేదు. అప్పటికే తొలి సెషన్‌లోనే మూడు వికెట్లు తీశారు. అలాంటపుడు బంతిని మార్చాల్సిన అవసరం ఏముంది?

## బిజినెస్ వాయిస్

### మనం నియంత్రించలేం..
### నా మ్యాచ్ ఫీజును పోగొట్టుకోలేను: బుమ్రా





ఇంటర్నెట్ డెస్క్: ఇప్పుడందరి నోళ్లల్లో 'బంతి మార్పు' అంశమే నానుతోంది. మాజీ క్రికెటర్ల నుంచి ప్రస్తుతం ఇంగ్లాండ్ - భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఆటగాళ్ల వరకూ అందరూ దీని పైనే కామెంట్లు చేస్తున్నారు. మరి లార్డ్స్‌లో ఐదు వికెట్లు తీసిన జస్‌ప్రీత్ బుమ్రా ఎదుట కూడా ఇదే ప్రశ్న ఎదురుకాకుండా ఉంటుందా? ఈవిషయాన్నే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకర్లు అడిగేశారు. అయితే, బుమ్రా ఇచ్చిన సమాధానం హాస్యభరితంగా ఉండటం గమనార్హం. "బంతిలో మార్పులను నియంత్రించడం కష్టమే. అయితే, ఈ అంశంపై మాట్లాడి నేను నా సొమ్మును పోగొట్టుకోవాలని అనుకోవడం లేదు. చాలా కష్టపడి ఆడా. చాలా ఓవర్లు బౌలింగ్ వేశా. కాబట్టి, ఎలాంటి వివాదాస్పద స్టేట్‌మెంట్లు ఇవ్వదల్చుకోలేదు. అలాగే మ్యాచ్ ఫీజును కోల్పోదల్చుకోలేదు. మనం మార్చలేం. అలాగే పోరాడలేం. కొన్నిసార్లు మనకు అనుకూలంగా నిర్ణయాలు రావు. మరికొన్నిసార్లు వస్తుంటాయి" అని వ్యాఖ్యానించాడు. అదే సమయంలో ఓ రిపోర్టర్ ఫోన్ మోగడంతో స్పందించిన బుమ్రా 'ఎవరి భార్యో ఫోన్ చేస్తున్నారు' అనడంతో అంతా నవ్వేశారు. మేమంతా బుమ్రా ఏం చెబితే అదే ఫాలో అవుతామని తొలిరోజు అనంతరం యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాడు. ఆ మాటలను బుమ్రా ఎదుట ప్రస్తావించగా.. సరదాగా స్పందించాడు. "అసలు నితీశ్ చెప్పిన ఆన్సర్ తప్పు. అతడు నన్నేమీ అడగలేదు. అయితే, ఈ యువ క్రికెటర్ చాలా ఆత్మవిశ్వాసంతో ఉంటాడు. మా నుంచి ఇలాంటి కుర్రాళ్లకు మరింత గైడెన్స్ అవసరం లేదు. నా అవసరం ఎప్పుడు ఉన్నా వారికి తప్పకుండా అందుబాటులో ఉంటా. నా అనుభవాలను పంచుకుంటా. ఇక్కడ గత పర్యటనల్లో నేర్చుకున్న అంశాలను వారికి చెబుతా. సింపుల్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తా. అదే వారికీ చెబుతుంటా. ప్రతి విషయంలోనూ కలగజేసుకొని వారికి మరీ ఎక్కువగా చెప్పేయను. నా టెక్నిక్, నా బౌలింగ్ విధానం వారితో పోలిస్తే విభిన్నం. కాబట్టి నేను ఇచ్చే సూచనలు ఒక్కోసారి వర్కౌట్ కాకపోవచ్చు" అని బుమ్రా వ్యాఖ్యానించాడు. "లార్డ్స్ ఆనర్స్ బోర్డులో పేరు ఎక్కడం చాలా సంతోషంగా ఉంది. ప్రతిసారీ కెమెరాలు మనపైనే ఉంటాయి. ప్రాక్టీస్ చేస్తున్నా చుట్టూ ఓ కన్నేసి ఉంటాయి. ఇప్పుడున్న వ్యూస్, సబ్‌స్క్రైబర్ల తరంలో ప్రతిఒక్కరూ తమకంటూ సంచలనం సృష్టించాలని కోరుకుంటారు. వాటిని ఆపడం నా చేతుల్లో లేదు. భారత జెర్సీ వేసుకున్నా, లేకపోయినా మనల్ని జడ్జ్ చేసేవాళ్లు ఉంటారు. ప్రతి క్రికెటర్‌కు ఇది తప్పదు. నేను టీవీల్లో కనిపిస్తున్నంత కాలం గమనించేవాళ్లూ ఉంటారు. సచిన్ తెండూల్కర్ 200 టెస్టులు ఆడినా.. ఇప్పటికీ ఆయనపై చాలామంది తమ అభిప్రాయాలను చెబుతూనే ఉంటారు" అని భారత పేసర్ తెలిపాడు.

## సంపాదకీయం

# మూడు పార్టీల నోట అదే పాట


తెలంగాణ రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మూడేళ్ల ముందు నుండే మూడు ప్రధాన రాజకీయ శక్తులు– కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ం ఒకే రాగాన్ని ఆలపిస్తున్నాయి: “100 సీట్లు మావే!”. అసలు 119 స్థానాలున్న రాష్ట్రంలో ముగ్గురూ మెజారిటీ సాధిస్తామంటూ ధీమాగా ప్రకటించడమంటే ప్రజలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమా? లేక వాస్తవ రాజకీయ శక్తిని చూపించే వ్యూహమా? ఇప్పుడు ప్రధాన ప్రశ్న అదే. అయితే ఇది ఇక 119 సీట్లే గల రాష్ట్రం కాదు. ఓటర్ల సంఖ్య పెరగడం, నియోజక వర్గాల మధ్య జనాభా అసమతుల్యత, రాజ్యాంగం లోని 2002 మూడవ షెడ్యూల్ (84వ సవరణ) ప్రకారం (2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, 2001 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు స్తంభింప జేయ బడింది) 2026 తరువాత జనాభా లెక్కల ఆధారంగా తిరిగి నియోజక వర్గాల పునర్విభజన జరగవచ్చున్న అంచనాల నేపథ్యంలో తెలంగాణలో 153 నియోజకవర్గాలు ఉండే అవకాశంపైనే చర్చ మొదలైంది. కొన్ని అధికార పార్టీ నేతల ప్రకటనల ప్రకారం ఈ దిశగా కేంద్రం కూడా ఆలోచిస్తోందన్న సంకేతాలున్నాయి. 34 కొత్త నియోజకవర్గాలు వస్తే, సీట్ల సంఖ్యను దాటి అధిక మెజారిటీ సాధించడం రాజకీయ శక్తులకు మరింత ప్రాధాన్యం పొందిన లక్ష్యంగా మారుతుంది. ఈ నేపథ్యంలో “100 సీట్లు మావే” అన్న మాట ఒకప్పుడు ఊహా గానంగా కనిపించినా ం ఇప్పుడు అనేక పార్టీలు తమ రాజకీయ వ్యూహాల ఆధారంగా వాస్తవంగా తలపోస్తున్న అంచనాలుగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటి ప్రభుత్వం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చెదరగొట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యవతను ఆకర్షించే శైలితో పాలన సాగిస్తోంది. బడ్జెట్ పరిమితులు, కేంద్ర మద్దతు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, హామీల అమలు విషయంలో మొదటి ఏడాదిలోనే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. పాఠశాలల పునర్నిర్మాణం (మనా ఊరు–మన బడి), విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతు బంధు మొదలైన వాటి అమలు ప్రారంభ దశలో ఉంది. అయితే గ్రామీణ స్థాయిలో పరిపాలన యంత్రాంగం సజావుగా నడవక పోవడం, రాజకీయ పదవుల నియామకాల్లో అసమతుల్యత ం వీటిపై అసంతృప్తి కూడా ఉంది. అన్నింటినీ మించి వివిధ జిల్లాలలో నేతల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత అసమ్మతులు, అసంతృప్తులు రాష్ట్ర నాయకత్వానికి మింగుడు పడని అంశాలుగా మారాయి.అయినప్పటికీ, కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణ రాజకీయంగా మరింత గట్టి పడాలంటే ం అభివృద్ధి, సంక్షేమం, నియామకాల విషయంలో నిర్దిష్టత, పారదర్శకత ఉండాలి. అలాంటి ఫలితాలు కనబడితే ం రాబోయే 153 సీట్లపై 100కు పైగా గెలుపు” అనే ధైర్యానికి వచ్చే ఆశావాదం ఉంది. మరోవైపు, ఓటమిని ఎదుర్కొని మళ్లీ దూకుడు పంథా లోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఓగొప్ప ఆత్మ పరిశీలనా దశ. రాష్ట్రం ఆవిర్భావానికి కారక శక్తిగా గుర్తింపు పొందిన ఈ పార్టీ, 2014, 2018లో ఘన విజయాల తరువాత 2023లో అధికారాన్ని కోల్పోయింది. ఎన్నికల సమయంలో “మళ్లీ మేమే” అని చెప్పిన పార్టీ అధినేతకు ఈ ఫలితాలు తీవ్రమైన వ్యక్తిగత, రాజకీయ ఎదురుదెబ్బ. అధినేత తనయ జైలు పాలు కావడం, కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావులపై విచారణల పర్వాలు భారసాను నిత్యం కలవర పెడుతున్న అంశాలు. వీటికి ప్రతిస్పందనగా పార్టీలో నేతల మధ్య స్థాయిని మళ్లీ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా ం గ్రామీణ స్థాయిలో ప్రజల్లో విస్తరించిన అసంతృప్తిని పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది. పునర్నిర్మాణంలో కేటీఆర్, హరీష్ రావు వంటి యువ నాయకత్వం పార్టీని నూతన దిశగా నడిపించాలనే శ్రమిస్తోంది. ఇది పూర్తిగా కార్యాచరణగా మారితే ం బీఆర్ఎస్ మరోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. పైగా, పునర్విభజన వల్ల కొత్త నియోజకవర్గాల రాకతో గ్రామీణ ప్రాబల్యాన్ని మళ్ళీ సంపాదించేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఉంటుంది. అయితే ప్రజల్లో మళ్లీ విశ్వాసం పొందాలంటే, గత పాలన వైఫల్యాలపై స్పష్టమైన సమీక్ష, మార్పు ఉండాలి. లేకపోతే, “100 సీట్లు మాదే” అన్న నినాదం క్యాడర్ స్థాయిలో వినిపించినా, ఓటర్లను మోసగించ దగిన వాస్తవం కాదు. ఇక బీజేపీ విషయానికొస్తే, రాష్ట్రంలో ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో స్థిరమైన సామాజిక బలముండక పోవడం, నాయకత్వ నిర్దిష్టత లేకపోవడం సమస్యలు కావచ్చు. అయినా పార్టీ భావోద్వేగంతో నడుస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న స్థాయి, మోదీ నేతృత్వానికి ఉన్న ప్రజాదరణ, హిందుత్వ గణనీయత వంటి అంశాలతో రాష్ట్రంలో ప్రజా మద్దతు పొందే ప్రయత్నం కొనసాగుతోంది. మున్సిపల్, లోకసభ ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ సాధారణ, ఉప ఎన్నికలు వంటి వాటిలో అనుకోని విజయాలతో పార్టీ ఆశావాదం పెరిగింది. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి నేతల, రాష్ట్ర నూతన అధ్యక్షుని మధ్య సమన్వయ లోపం, సంఘటిత, సుస్థిర కమాండ్ లేకపోవడం, పల్లె ఓటర్ల వద్ద పార్టీకి స్పష్టమైన హామీలు లేని పరిస్థితి ం బీజేపీకి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. కానీ, కేంద్ర పునర్విభజన దిశగా అడుగులు వేస్తే ం బీజేపీకి 34 కొత్త నియోజకవర్గాల్లో “కమల కదలిక” సృష్టించే అవకాశాన్ని చూపించవచ్చు. అదే సమయంలో ప్రాంతీయ సమస్యలకు పునాదులపై గళమెత్త గలిగితే ం కొత్త ఓటింగ్ బేస్‌ను సృష్టించేందుకు శ్రమించవచ్చు.ఇవన్నీ చూస్తే, మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటీ 100 సీట్లు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం విభిన్నంగా ఆలోచిస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చని అనుభవం, ప్రాధాన్యత లేని అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల్లో ప్రజలకు కనిపించని నాయకత్వం వంటి అంశాలు గతంలో ఓటర్లను తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇప్పుడు వారికి మాటలు కాదు, పని చేస్తేనే నమ్మకం. నియోజకవర్గ విభజన వల్ల వచ్చే మార్పులు, ప్రజాభిప్రాయ దిశలు ం అన్నింటికీ మించి ప్రజలకు అనుభవం ముఖ్యం. కొత్త సీట్లు రావడం ఒక రాజకీయ అవకాశమైతే ం ప్రజలకు ఇది ఓ కొత్త ఆశ. పాలన ఎలా ఉంటుందో, స్థానిక సమస్యల పరిష్కారం ఎటు పోతుందో అన్న అంచనాల ఆధారంగా ఓటింగ్ తీరును తీర్చిదిద్దే అవకాశం ఎక్కువ. అందుచేత, “100 సీట్లు మావే” అన్న నినాదం రాజకీయ నాయకులకు ధైర్యాన్ని నింపే మాట అయి ఉండొచ్చు. కానీ ప్రజలకు మాత్రం ఇది ఒకే మాట కాదు. వారికీ అవసరమైనది: ఆచరణలో మార్పు, పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో గమ్యం, నాయకత్వంలో నమ్మకం. 153 సీట్ల వేదికపైకి మారిన తెలంగాణ ఎన్నికల రాజకీయ యుద్ధంలో గెలుపు కేవలం నినాదాల ద్వారానే కాదు ం ప్రగతిశీల ప్రజానీకానికి తగిన నాయకత్వాన్ని ప్రతిబింబించగల విశ్వసనీయత ద్వారానే సాధ్యమవుతుంది.

# మౌన శిలలు... మానవ నాగరికతకు మూలస్తంభాలు



ఈ భూమి చరిత్రను అక్షరాలుగా వాచకంగా మోస్తూ, మౌనంగా పలికించే జీవన శిలలే రాళ్లు. ప్రకృతి వైవిధ్యానికి ఆధారంగా నిలిచే ఈ ఘన పదార్థాలు, భూమి ఆకృతిలో మౌలిక పాత్ర పోషించడమే కాక, మానవ నాగరికత నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచాయి. ప్రతి సంవత్సరం జూలై 13న అంతర్జాతీయ రాక్ దినోత్సవంగా నిర్వహించబడే ఈ సందర్భంగా, శిలల ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. రాళ్లు అనేవి కొన్ని లక్షల నుండి కోట్ల సంవత్సరాల భూగర్భ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన సహజ ఘన పదార్థాలు. ఇవి భూమి లోపల నుండి వెలువడిన లావా చల్ల బడడం, వాతావరణం కారణంగా వేరు చేయబడిన అవశేషాల సమాహారం, లేదా అధిక ఉష్ణోగ్రత, పీడనాల వల్ల తాలూకు రూపాంతరాలే. భౌగోళికంగా రాళ్లను మూడుగా విభజిస్తారు ం ఆగ్నేయ శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు. ఈ శిలలు మనకు భూమి చరిత్రను పఠించ గలిగే ఆధారాలను అందిస్తాయి. శిలాజాల్లో దాగి ఉన్న పురాతన జీవరాశుల అవశేషాలు, శిలా చిత్రాలు, రాతి లిపులు మానవ పరిణామ క్రమానికి దృశ్య రూపంగా మారాయి. ఈ కారణంగా శిలాజ శాస్త్రం, భూగోళ శాస్త్రం, ఖనిజ శాస్త్రం వంటి అనేక శాస్త్రీయ శాఖల అభివృద్ధికి శిలలు ప్రాథమికంగా ఉపయోగ పడుతున్నాయి. నిర్మాణ రంగంలో శిలల ప్రాధాన్యత అత్యంత ప్రాచీనమైంది. హరప్పా, మోహెంజొదారో నుండి ఖజురాహో, ఎలోరా, మహాబలిపురం వరకు ం భారత దేశపు నిర్మాణ వారసత్వానికి శిలలే పునాది. ఆధునిక యుగంలోనూ గ్రానైట్, మార్బుల్, బసాల్ట్ వంటి శిలలు ఇళ్ల నిర్మాణం, వంతెనలు, రహదారులు, మెట్రో నిర్మాణాల్లో విస్తృతంగా వినియోగించ బడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రపంచ నిర్మాణ రంగంలో దాదాపు 60 శాతం వరకు ప్రకృతి శిలలు ఉపయోగించ బడుతున్నాయి. ఆర్థిక పరంగా శిలలతో కూడిన ఖనిజ సంపద ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే గణాంకాల ప్రకారం, ప్రపంచ ఖనిజ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు. భారత్‌లో 2023–24 ఆర్థిక సంవత్సరానికి గనుల పరిశ్రమ విలువ ?1.8 లక్షల కోట్లుగా నమోదైంది. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు వంటి విలువైన ఖనిజాల ఎగుమతులు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాయం రూపంలో తీసుకు వస్తున్నాయి. పరిశ్రమలలో సిమెంట్, గాజు, సిరామిక్, స్టీల్ తయారీ వంటి రంగాల్లో శిలలు ముడి సరుకులుగా కీలకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సున్నపురాయి వంటి శిలలు నేల ఆమ్లత్వాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగు పరుస్తాయి. పర్యావరణ పరంగా, శిలల పొరలు నీటి వడపోతను నియంత్రిస్తూ భూగర్భ జల నిల్వలకు సహాయ పడతాయి. ఇది నీటి భద్రతకు కూడా మూలాధారంగా మారుతోంది. శిలలు కేవలం భౌతిక వనరులుగా మాత్రమే కాక, కళా వారసత్వానికి ప్రతీకగా కూడా నిలుస్తున్నాయి. భారతదేశ శిల్ప కళలో శిలలపై చెక్కిన దేవతా విగ్రహాలు, శిలా రూపాలు, ఆలయ నిర్మాణాలు ప్రపంచ కళా రంగానికి గర్వకారణంగా నిలిచాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ క్షేత్రాలలో చాలా శిలా నిర్మాణాలే. రత్న శిల్పం, శిలాజ చిత్రలేఖనం వంటి కళారూపాలు భారత దేశానికే ప్రత్యేకమైనవి. ఒక్కో రత్నం ఒక తాత్విక భావనను, ఒక నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో శిలల వినియోగం అనియంత్రితంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 55 బిలియన్ మెట్రిక్ టన్నుల శిలలు తవ్వబడు తున్నాయి. ఇందులో అత్యధిక భాగం నిర్మాణ రంగం కోసం వినియోగించ బడుతోంది. ఈ విపరీత తవ్వకాలు భూమి వైవిధ్యాన్ని భంగపరిచే ప్రమాదం కలిగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నియంత్రణలు లేవడం, అక్రమ మైనింగ్ పెరుగుతుండటం పర్యావరణాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాక్ దినోత్సవం మానవాళికి శిలా సంపదపై చైతన్యం కలిగించే సందేశంగా మారుతుంది. విద్యా సంస్థలు శిలాజాల ప్రదర్శనలు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ వచ్చు. పాలకులు శిలా పరిరక్షణకు నిబంధనల రూపకల్పన చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు మద్దతు ఇవ్వాలి. ప్రపంచంలోని ఐస్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రకృతి శిలా నిర్మాణాలను రక్షిత జియోపార్కులుగా అభివృద్ధి చేస్తూ వాటిని విద్య, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారు. భారత్ లోనూ ప్రస్తుతం రెండు గ్లోబల్ జియోపార్కుల ప్రాజెక్టులు యునెస్కో పర్యవేక్షణలో ప్రారంభ దశలో ఉన్నాయి. ఇవి భవిష్యత్తులో శిలా సంరక్షణకు ఆదర్శంగా మారే అవకాశం ఉంది. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, శిలలు మన మౌలిక అస్తిత్వానికి మూలంగా ఉన్న శాశ్వత ఆధారాలే. అవి భూమి చరిత్రను తెలియజేసే మూగ వచనాలు, మన సంస్కృతికి ప్రతీకలు, మానవ అభివృద్ధికి మార్గదర్శకాలు. అంతర్జాతీయ రాక్ దినోత్సవం ఈ అర్థాలను గుండె నిండా గుర్తుచేసే సందర్భం. ఈ రోజును మనం ఒక పరివర్తనా దినంగా మార్చాలి – శిలలను కాపాడుదాం, అవగాహన పెంచుదాం, భవిష్యత్తును పరిరక్షిద్దాం. శిలలు... నిశ్శబ్దంగా మాట్లాడే భూమి జీవగాథలు. వాటిని అర్థం చేసుకుని, భవిష్యత్తు తరాలకు వినిపించేలా చేయడం మన బాధ్యత.

# కథా సాహిత్యానికి గుత్తి కథలు



తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుద య కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించవచ్చు. గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం – ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం. ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు.స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి. కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమాన మవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది. గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శాత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి. ఆయన రాసిన కథా సంపుటుల్లో “వలస బాట”, “సీతమ్మ వీధిలో”, “చీకటి రేఖ” ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. “వలస బాట”లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. “సీతమ్మ వీధిలో” సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. “చీకటి రేఖ” వంటి రచనల్లో రాజకీయ అవగాహన, శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది. ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా –% జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి. వ్యాసకర్తగా ఆయన్ని విశ్లేషించినప్పుడు, ఆయన రచనల్లో భాష సరళంగా ఉంటూ కూడా భావంలో తీవ్రత కలిగి ఉంటుంది. ఆయన వ్యాసాల శైలి విమర్శాత్మకంగా ఉండేను గానీ, వ్యక్తిగత దూషణలకు దూరంగా, సామాజిక న్యాయంపై నిలబడేలా సాగుతుంది. వ్యంగ్యం ఆయన రచనా శైలిలో ప్రధాన సాధనం. ఆనాటి పాలకవర్గాలపై ప్రశ్నలు విసురుతూ, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని ఆయన రచనలు కలిగి ఉండేవి. గుత్తి కథలు సాహిత్యవేత్తలకే కాక, సామాజిక శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు విలువైన పాఠ్య సామగ్రిగా నిలుస్తాయి. శిల్ప పరంగా కాకపోయినా, వాటిలోని జీవం, వాస్తవికత, అభ్యుదయ దృక్పథం వాటిని మేటి కథలుగా నిలబెట్టాయి. కమ్యూనిస్టు భావజాలాన్ని కథా వస్తువుగా మలచిన తొలి తరం కథకుల్లో ఆయన ప్రాముఖ్యం ప్రత్యేకమైనది. 2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.

## తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది” అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ “సమయపాలన మా క్రమశిక్షణ” నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్ధ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 – 1989) ఒకరు. ఆయన 1966–67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. ‘యువభారతి’ సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు.

విశ్వం వాయిస్
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
ఆదివారం 13 జూలై 2025
www.viswamvoice.com


## నిరుపేద కుటుంబానికి తలపంటి బుజ్జి ఆర్థిక సహాయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) తన స్వగ్రామం నెల్లిపూడిలోని బుడుగు, బలహీన, బీద, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ప్రజలకు ఆర్థికంగా చేదోడుగా నిలుస్తూ వస్తున్నారు. అందరి కష్టంలోనూ పాలు పంచుకుంటున్నారు. ఇటీవల వడ్డి ఏసుబాబు తల్లి మేరీ ఇటీవల మరణించారు. ఆమె పైనే ఆధారపడి జీవిస్తున్న ఏసుబాబు కుటుంబానికి బుజ్జి శనివారం ఇతోధిక సహాయం అందించి ఆదుకున్నారు. రూ. 2,200 విలువల చేసే 50 కేజీల బియ్యాన్ని, రూ. 2,000 నగదును వారికి అందించారు. వారి కష్టాల్లో తాను తోడుగా ఉంటానని నమ్మకం కలిగించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, సిల్లిపంపరాజు, శివకోటి ప్రసాద్, నొక్కి బాబు, కోరాడ జానుబాబు, మద్దిల బాబ్జి, తలపంటి వీరబాబు, పిర్ల నాని, బొడ్డు రాజా, బెంతుకుర్తి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు

## ఎల్ ఐ సి నూతన పాలసీ నవ జీవన్ శ్రీ పాలసీ టి .912



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్బీ ఎల్ఐసి నుండి రెండు సరికొత్త పాలసీలు నవ జీవన్ శ్రీ పేరుతో తీసుకొచ్చింది. ఇవి ఒకేసారి డిపాజిట్ లేదా లిమిటెడ్ పీరియడ్ పేమెంట్స్ తో చెల్లించే వెసులుబాటు కల్గి ఉన్నాయి. ఈ పాలసీ 6, 8, 10, 12 సంవత్సరాల ప్రీమియం చెల్లింపు విధానంలో లభిస్తుంది. ఈ పాలసీపై మెచ్యూరిటీని 10 నుండి 20 సంవత్సరాల లోపు తీసుకునే సౌలభ్యం ఉంది. పాలసీ తెర్మని అనుసరించి ఈ పాలసీ పై గ్యారెంటీ వడ్డీని 8.5 గా నిర్ణయించారు. ఎల్ఐసి పాలసీదారులకు మరియు అధిక భీమా మొత్తము లకు మరింత అధిక వడ్డీ వస్తుంది. ఈ పాలసీలో ఆప్షన్ 1, ఆప్షన్ 2 అనగా కట్టిన ప్రీమియం కు ఏడు రెట్లు ఇన్సూరెన్స్ లేదా పది రెట్లు ఇన్సూరెన్స్ తో పాలసీని పొందే అవకాశం ఉంది. ఈ పాలసీని పొందేందుకు వయసు కనీసం 30 ఏళ్లు. గరిష్టంగా 60 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఈ పాలసీని కనీస బీమా మొత్తం 5 లక్షలుగా నిర్ణయించారు. గతంలో ఎల్ఐసి పాలసీ జీవన్ శ్రీ మాదిరిగానే ఈ పాలసీ కూడా గ్యారెంటీ బెనిఫిట్ లు ఇస్తుంది. ఈ పాలసీ పై మరిన్ని వివరములకు మీ దగ్గరలో గల ఏజెంట్ ని లేదా సమీపంలో గల బ్రాంచ్ ఆఫీస్ సంప్రదించాలని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రఘు, ఎబిఎం అబ్రహం, యూనియన్ నాయకులు సాయిబాబా వర్గాలు తెలిపారు.

## కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

– ఏపీ ఆదివాసి జేఏసీ డిమాండ్.



**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,జిల్లా అధ్యక్షులు రామారావు దొర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, కూనవరం మండలం,కోతులు గుట్ట గ్రామంలో సచివాలయం ఎదురుగా ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం ఆదివాసిల పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ఈనెల 9వ తేదీ బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం మరియు అదే రోజు జగ్గవరం క్రాస్ రోడ్డు ఆదర్శ స్థూపం వద్దన్న జెండా కర్రను పీకి వంద మీటర్ల దూరంలో పారేయటం జరిగింది. ఆదివాసి సమాజంలో ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న అసాంఘీక శక్తులను వెంటనే ప్రభుత్వం పట్టుకొని కఠినమైన శిక్షలు విధించాలన్నారు. ఆదివాసుల ఆత్మగౌరవాన్ని కించపరిచే దుష్టశక్తులను కంట్రోల్ చేయకపోతే భవిష్యత్తులో క్యూట్ ఏజెన్సీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తక్షణమే స్పందించి అసాంఘిక

# సాయిప్రియ సేవా సమితి 154 వ వారం అన్నదానం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నదాత డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 154 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ చేబ్రోలు కేంద్రంగా తను వ్యవస్థాపక అధ్యక్షుడుగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, స్వచ్ఛంద సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నసదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 154 వ వారానికి



చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 730 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాల వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన వారిని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# మున్సిపల్ కమిటీ జనరల్ సెక్రటరీగా " బాబి "

**(విశ్వం వాయిస్ పిఠాపురం, జూలై13) :** ఏపీ లో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర,జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు పలు విభాగాలలో నూతన కమిటీలను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగానే పిఠాపురం మున్సిపల్ కమిటీ జనరల్ సెక్రటరీగా వజ్రపు బాబిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి చీఫ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను మున్సిపల్ జనరల్ సెక్రెటరీగా నియమించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన తనని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినందుకు పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతమ్మకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అధిష్టానం తనపై పెట్టిన బాధ్యతలను సూచ తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలందరితో మమేకమై రానున్న స్థానిక, రాష్ట్ర ఎన్నికలులో వైసిపి పార్టీని గెలుపు దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.



# ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు బేడ,బుడగ, జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనసన్మానం

- బేడ బుడగ జంగాల ఉద్యమంలో భాగస్వామిని అవుతా
- మీ బిడ్డల భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడండి
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ హామీ
- కుల ధ్రువీకరణ పత్రం కోసం పోరాటం చేస్తున్న ఒకే ఒక్క కులం బేడా బుడగ జంగాలు
- బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో అభివృద్ధికి, సంక్షేమానికి నోచుకోని బేడ బుడగ జంగాల ఉద్యమంలో భాగస్వామ్యం అవుతానని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ పేర్కొన్నారు. శనివారం రాజమండ్రి రూరల్ కాతేరు గ్రామంలోని వెంకటాద్రి గార్డెన్స్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ,బుడగ, జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సభ నిర్వహించారు. బేడ బుడగ జంగాల పోరాట సమితి వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం అధ్యక్షతన జరిగిన ఈ సభకు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేడ బుడగ జంగాల సమస్యలు తనకు తెలుసు అని అన్నారు. గతంలో బేడ బుడగ జంగాలు ఒక తెగకు చెందిన వారిని అనుకునే వాడినని అయితే ఎస్సీల్లో బేడ బుడగ జంగాలు ఒక భాగమని మాతోపాటు సోదరులన్నీ తెలిసిందని అన్నారు. ఊరికి దూరంగా నెట్టు వేయబడి సమానత్వానికి నోచుకోని తెగలలో బేడ బుడగ జంగం తెగ కూడా ఒకటని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం హక్కుల గ్రౌండ్స్ లో సభ ఏర్పాటు చేసినప్పుడు ఎక్సైజ్ శాఖ మంత్రిగా చేస్తున్న తాను అప్పటి ముఖ్యమంత్రి చేశానని అన్నారు. బేడ బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు కేంద్రంతో మాట్లాడి సర్టిఫికెట్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఇప్పటికే రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. సంచార జాతులు అంతరించిపోతున్న వాటిలో లంబాడీలు, గంగిరెడ్లు తదితర సంచార జాతులు జాతులు ఉన్నాయని అన్నారు. బేడ బుడగ జంగాల్లో ఐక్యత ఎక్కువ అని కొనియాడారు. మీ సమస్యల కోసం మీ బిడ్డల భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు యలమర్తి మధు మాట్లాడుతూ బేడ బుడగ జంగాల హక్కుల కోసం గత 17 సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. బీసీలలో 139 కులాలు ఉన్నాయని, అలాగే ఎస్సీలలో 59 ఉపకలాలు ఉన్నాయని, ఎస్టీలలో 39 ఉపకులాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే బేడ బుడగ జంగంలకు మాత్రం రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతుందని కుల ధ్రువీకరణ పత్రం కోసం పోరాటం చేస్తున్న ఒకే ఒక్క కులం బేడా బుడగ జంగాలని తెలిపారు. బేడ బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రం లేకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ, విద్య, ఉద్యోగ అవకాశాలు తమ జాతి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు, దృష్టి సారించి తమకు కుల ధ్రువీకరణ పత్రం వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఎస్సీలలో జాబితాలో ఉన్న బేడ బుడగ జంగాల అభివృద్ధి చెందాలంటే కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బి జె హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం, స్టేట్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యామన నారాయణ గౌడ్, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్రబోస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పెంకీ నాగేంద్ర, కేంద్ర ట్రెజరర్ ఏపీ గౌరవ అధ్యక్షులు మోటూరి రాము, కోడిగెంటి నరసింహులు, తెలంగాణ బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు, బైలుపాటి రామకృష్ణ, నిండు కొండ శంకర్, ఊరా లత, బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వీరపల్లి ఏసు, కాకినాడ జిల్లా అధ్యక్షులు మోటూరి సింహాచలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పేర్ల దుర్గాప్రసాద్, ఇంగువ శ్రీనివాస్, కోరుకొండ చిరంజీవి, ధార ఏసురత్నం, పసలపూడి బోసు, చాపల చిన్ని రాజు,తగరం సురేష్, మద్దాల కొండలరావు, ఏసు పాదం, చిడిపి స్టాలిన్,చిన సత్య నారాయణ, బూరుగుపల్లి వీర రాఘవులు, హ్యూమన్ రైట్స్ మహిళ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి,ముగ్గు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## దోసకాయలపల్లి కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అకస్మిక తనిఖీ.

బిడిఎంహెచ్ఓ డాక్టర్ కె వెంకటేశ్వరరావు.

బి మెరుగైన వైద్యసేవలు అందించండి.



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎం హెచ్ఓ డాక్టర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం దోసకాయలపల్లి, కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్యకార్యక్రమాల అమలు, ఐవిఆర్ఎస్ వ్యవస్థపై ప్రజల అభిప్రాయాలు, సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తత వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను, వైద్యసేవల అమలును సమీక్షిస్తూ, అవసరమైన మందుల నిల్వలు,తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ఐవిఆర్ఎస్ వ్యవస్థ పనితీరు, ప్రజల అభిప్రాయాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి విశ్వాసాన్ని పొందాలన్నారు. సిబ్బందికి రోజువారీ అవుట్పేషంట్ సేవల హాజరు మెరుగుపరచడం, ప్రసవాల నిర్వహణలో నాణ్యత పెంపొందించడం, సమయపాలన పాటించడం, రోగులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవడం, సిబ్బంది సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ప్రతిరోజు ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ఆయన స్వయంగా రోగులతో సంభాషించి, ఆసుపత్రిలో అందుతున్న సేవల నాణ్యతపై, సిబ్బంది ప్రవర్తనపై వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తరణి, డాక్టర్ జ్ఞానచంద్ర, బోర్రె రాజు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ములకల్లంక గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బత్తుల

అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ములకల్లంక గ్రామంలో గోదావరి వరద నీరు పెరగడంతో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ములకల్లంక గ్రామంలో పర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా చేపట్టవలసిన చర్యలను తక్షణమే ప్రారంభించాలని, పునరావాస కేంద్రాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అధికారులతో పాటు ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి సత్యనారాయణ, సర్పంచ్ గోవింద రాజు , పెండ్యాల స్వామి, పెండ్యాల సర్వారాయుడు,తూము సత్యనారాయణ , సీతానగరం మండల కన్వీనర్ మట్ట వెంకటేశ్వరరావు, దాసరి రమేష్,గెడ్డం త్రిమూర్తులు, గోకాడ సూర్యావతి , రుద్రం నాగు, కలవల సురేష్, పెంటపాటి శివ, పోలిన కృష్ణ, పెండ్యాల హసీన్ బాబు , పోలిన పృథ్వి , పోలిన త్రిమూర్తులు,గట్టి సత్యనారాయణ, ప్రగడ శ్రీను,తూముల రాజు, మరియు గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గస్తులైన వారి కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో కవల సత్యవతి ఇటీవల స్వర్గస్తురాలయ్యారు. వారి పెద్ద కార్యమునకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హాజరయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## ఘనంగా శ్రీలక్ష్మీ తోపుడుబండ్ల చిన్నవర్తకుల సంక్షేమ సంఘం 36వ వార్షికోత్సవం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలోని తోపుడు బండ్ల వర్తకులకు ట్రాఫిక్ పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) హామీ ఇచ్చారు.శ్రీలక్ష్మీ తోపుడు బండ్ల చిన్న వర్తకుల సంక్షేమ సంఘం 36 వ వార్షికోత్సవం విక్రమ్ హాలులో ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ చిరు వ్యాపారులు సజావుగా వ్యాపారం చేసుకునే విధంగా చూస్తామని,పుష్కరాల సమయంలో కూడా వారి వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మరో ముఖ్య అతిథి రామ్ సాయి ఫైనాన్స్ అధినేత,శ్రీ ఉమా మార్కండేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చైర్మన్ ఇన్నమూరి దీపు మాట్లాడుతూ తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా వారికి అండగా నిలిచి ఆదుకుంటామని చెప్పారు.సిటీనిధి బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు అవసరమైన రుణాలు,పెట్టుబడికి అవసరమైన ఆర్థిక సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు దబ్బడ జయరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం టౌన్ యూనియన్ గౌరవాధ్యక్షుడు క్షత్రియ సత్యనారాయణ సింగ్, అధ్యక్షుడు సబ్బెళ్ళ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మావూరి రామ్మోహనరావు హాజరయ్యారు.కార్యక్రమంలో చిన్నవర్తకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గరికిన వెంకటేశ్వరరావు, కోశాధికారి తాడెల లక్ష్మీ నారాయణ, గౌరవాధ్యక్షుడు శ్రీనాదల సన్యాసిరావు,గౌరవ సలహాదారు కన్నయ్యలాల్ పటేల్,టౌన్ అధ్యక్షుడు మావూరి రామ్మోహనరావు, సంయుక్త కార్యదర్శి నక్కిన సింహాచలం,కొక్కిన నరసింహారావు తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

## చంద్రన్న పాలనలో పరవళ్ళు తొక్కుతున్న అభివృద్ధి...

**18వ వార్డు సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే వేగుళ్ళ...**

**మండపేట టౌన్...**



**విశ్వం వాయిస్ న్యూస్...** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పరవళ్లు తొక్కుతున్నాదని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం మండపేట పట్టణంలో 18వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ ఒకే ఒక్క ఏడాది పాలనలోనే సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కంటే విధ్వంసమే అధికంగా కనిపించిందని వ్యాఖ్యానించారు. తల్లికి వందనంతో చరిత్ర సృష్టించాం అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చలేక వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు అని విమర్శించారు. ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు కూటమి ప్రభుత్వ పక్షానే ఉన్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, వార్డు అధ్యక్షులు దొంతంశెట్టి సురేష్, సంకు శివ, ఆకుల సత్తిబాబు, సాధనాల చక్రపాణి, బత్తుల గణపతి, జొన్నపల్లి సూర్యారావు, శివకోటి శేఖర్, నరిగిరి బాపయ్య, నెల్లిపూడి సత్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు...

## మాజీ మంత్రి పేర్ని నాని

పై మంత్రి సుభాష్ ఫైర్



రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-రామచంద్రపురం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ పేర్ని నాని వైసీపీ నాయకుల పై ఫైర్ అయ్యారు.వైసిపి కార్యక్రమంలో పేర్ని నాని మంత్రి లోకేష్ ను సంబోధించిన తీరును మంత్రి సుభాష్ తప్పుపట్టారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రపరపా నడికేస్తానని చేసిన వ్యాఖ్యలను సమర్ధించిన నువ్వు అసభ్య పదజాలంతో హింసను ప్రోత్సహిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.కుక్కలకు పిహెచ్డి చేయడంలో నువ్వే దిట్టా అంటూ మంత్రి సుభాష్ పేర్ని నాని పై సెటార్ వేశారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రిని తల్లిని చెల్లిని చిన్నాన్న వాడుకుని ఒక్క ఛాన్స్ అంటూ రాజకీయాలకు వచ్చాడని ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఒక్క ఛాన్స్ తో ఇంటికి పంపించారని అన్నారు.సంక్షేమం అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ వాళ్లు మోసం గ్యారంటీ అంటూ పిచ్చి కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.టిడిపి కార్యకర్తలు కొడాలి నాని కి చీరలు జాకెట్లు ఇస్తామని ప్రస్తావించారు.అటువంటి ప్రస్తావన పెట్టొద్దని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లు హిందూ సాంప్రదాయం ప్రకారం చీరకు జాకెట్ కు అత్యంత విలువిస్తారు.మనం ఉన్న విలువను తీసినట్టు వద్దు కొడాలి నాని కీ అండర్ వేరు బనియన్ కరెక్ట్. ఎప్పటికైనా కొడాలి నానిని బనీలు డ్రాయర్లతో నిలబెట్టే రోజు వస్తుందని అన్నారు.జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ అన్నారు ఒక్క ఛాన్స్ ఇచ్చారు. వచ్చినదాన్ని నిలబెట్టుకోలేకపోయారు. చేతగాని చవట దద్దమ్మ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మంత్రి అన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ లోగో పోస్టర్ ను ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎస్.పి.గ్రౌండ్స్ నందు క్రికెట్ క్రిడాకారులు మాదాల మూర్తి మరియు పి. మిథున్ వర్మ ఆధ్వర్యంలో ఈ నెల 15 తేదీ నుండి ప్రారంభం కానున్న మాస్టర్స్ క్రికెట్ కప్ సీసన్ 1కి సంభందించిన లోగో పోస్టర్ ను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ,ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవిష్కరించారు.పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆర్గనైఆర్స్ మూర్తి మరియు మిథున్ మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ ట్వంటీ ట్వంటీ మాస్టర్స్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో ఎనిమిది జట్లు ప్రాతినిధ్యం వహిస్తాయని , ఈ నెల 15 వ తారీఖు నాటికి 40 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారు మాత్రమే ఈ టోర్నమెంట్ కు అర్హులు అని,ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలియజేసారు. ఆవిష్కరణలో బొమ్ముల దత్తు ,కాలెపు సత్యసాయిరామ్,జై కిషన్ , కందుకొండ రమేష్ ,తగరంసురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియాకు నాయకత్వం వహిస్తున్న మండల ఉన్నతాధికారి

అక్రమ మట్టి తరలింపులపై ఫిర్యాదు చేసిన వారిపై వేధింపులు

వీరికి అంగరక్షకుడిగా సి.ఐ.

30 ఏళ్ల జీవనాధారమైన పండ్ల తోట,ఒక్క పూటలో నేలమట్టం

జాతీయ మానవహక్కుల కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశాం

ఇజ్జిన రాంబాబుకు న్యాయం జరిగే వరకూ పోరాటం

"స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలంలోని అనేక గ్రామాల నుంచి తాసీల్దార్ జి.ఎ.ఎల్.దేవి కనుసన్నల్లో వందల కోట్ల రూపాయలు జరుగుతున్నాయని, ఈ అవినీతికి రాజానగరం సి.ఐ.వీరయ్య గౌడ్ అంగరక్షకుడిగా ఉన్నారని స్వతంత్ర జనతాపార్టీ (రిపబ్లిక్) అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్ ఆరోపించారు. అక్రమ మట్టి తవ్వకాలు తరలింపు రాజానగరం మండలంలో అవినీతిమయమైన అధికార గణం, అడ్డుపడే ప్రయత్నం చేసిన సామాన్యులను పతనం చేస్తూ, గ్రామాలను భయపెడుతున్నారని ఆయన మండిపడ్డారు.శనివారం రాజమండ్రి "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రాజానగరం మండలంలో దాదాపు అనేక గ్రామాల నుంచి అక్రమ మట్టి తవ్వకాల ద్వారా వందల కోట్ల రూపాయల అవినీతి రాజానగరం మండల తాసిల్దార్ జి.ఎ.ఎల్. దేవి ద్వారా నిరంతరాయంగా జరుగుతుందని, ఈ అవినీతికి అంగరక్షకుడుగా రాజానగరం సిఐ వీరయ్య గౌడ్ నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ అవినీతి అక్రమాలకు అడ్డుపడితే వారిని కూకటివేళ్లతో సహా పెకలించి, గ్రామాలలో ఉన్న సామాన్య ప్రజలను భయకంపితులను చేస్తూ తమ దుర్మార్గాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. జి.ఏ.ఎల్.ఎస్ దేవి గత పది ఏళ్లలో నాలుగు సార్లు రాజానగరం మండల తాహశిల్దార్గా పోస్టింగ్ తెచ్చుకోగలిగారంటే ఎవరికి సాధ్యం కానిది దాదాపు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ పని ఎలా చేయించుకుంటున్నారో అర్థమవుతుందన్నారు.పదే పదే ఈ మండలానికి రావడం వెనక అంతర్యం కూడా మనకు స్పష్టం అవుతుందని ఈ క్రమంలో రాజానగరం మండలం పల్లకడియం గ్రామంలో అక్రమంగా చెరువులు తవ్వుతూ, చెరువుగట్లపై ఉన్న చెట్లను సైతం పెకలించి, లక్షల క్యూబిక్కుల మట్టిని, వేల లారీలతో తరలిస్తూ,వందల కోట్ల రూపాయలను అర్జిస్తూ, గ్రామాలను ప్రమాదాలలోకి నెట్టివేసే పరిస్థితులలో గ్రామస్తులైన ఇజ్జిన రాంబాబు మరికొందరితో కలిసి గత మార్చి నెలలో ఈ అక్రమ మట్టి మట్టి తవ్వకాలపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేశారని, అప్పటినుంచి స్థానిక నాయకులను ఉపయోగించుకొని వారిపై దాడులకు పాల్పడడం ప్రారంభించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ నిజాయితీగా పోరాడుతుండడంతో, జూన్ నెలలో ఫిర్యాదుదారులైన కొందరిపై హత్యా ప్రయత్నం చేసి, తమ అవినీతికి అడ్డుపడితే చంపేస్తామని బెదిరించారని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందని ఆనంద్ కుమార్ తెలిపారు..దీంతో తమ పథకాన్ని మార్చి, అట్రాసిటీ కేసు నమోదు అయిన తర్వాత రోజునే స్వయంగా రాజానగరం మండల తాహశిల్దార్, రెవెన్యూ పంచాయతీ అధికారులకు తహశిల్దార్ లిఖితపూర్వక ఆదేశాలిచ్చి, హత్యా ప్రయత్నం చేసిన నిందితులతో మరణాయుధాలతో కలిసి వచ్చి ఫిర్యాదుదారులైన ఇజ్జిన రాంబాబు, విస్సాకోటి శ్రీను లు జీవనాధారమైన భూమిలోకి అక్రమంగా చొరబడి, కొలతల పేరుతో బెదిరిస్తూ దాడి చేశారని ఆయన తెలిపారు.అక్కడితో ఆగకుండా దాదాపు 30 ఏళ్ల క్రితం నుంచి అర ఎకరం భూమిని తమకు జీవనాధారంగా చేసుకొని జీడి మామిడి చెట్లు వేసుకొని దానిపై కుటుంబమంతా ఆధారపడి జీవిస్తున్న ఇజ్జిన రాంబాబు భూమి పైకి నిన్న గురువారం ఎటువంటి నోటీసు కానీ, ముందస్తు సమాచారం కానీ ఇవ్వకుండా, జెసిబి మిషన్లు తీసుకువచ్చి పండ్ల తోటలను, చెట్లను నేలమట్టం చేసి అత్యంత క్రూరంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు.అడ్డుపడేందుకు ప్రయత్నించిన ఇజ్జిన రాంబాబు, అతని భార్య శాంతిరత్నం లపై రాజానగరం పోలీసులు పాశవికంగా దాడి చేశారు.60ఏళ్ల వృద్ధులు అన్న కనీస కనికరం కూడా లేకుండా అత్యంత అమానవీయంగా ఈడ్చుకుంటూ, కొట్టుకుంటూ తీసుకు వెళ్లి, పోలీసు జీపులో పడేశారని ఆయన చెప్పారు. అక్రమ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేశాడన్న ఒకే ఒక్క కారణంతో నిరుపేద ఎస్సీ కులస్తుడైన ఇట్టిన రాంబాబు 30 ఏళ్ల జీవనాధారాన్ని కూకటివేళ్లతో సహా పెకలించిన రాజానగరం మండల తాహశిల్దార్ జి.ఎల్.ఎస్ దేవి పైన, ఆమె అవినీతి అక్రమాలకు అండగా నిలుస్తూ సామాన్యులను వేధిస్తున్న సి.ఐ వీరయ్య గౌడ్ తదితర పోలీసుల పైన రాజ్యాంగబద్ధమైన రీతిలో చట్టబద్ధంగా న్యాయం కోసం పోరాడుతామని ఆయన చెప్పారు.ఈ ఆమానుష ఘటనపై జాతీయ మానవహక్కుల కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశామని ,తాహశీల్దార్,సి.ఐలకు శిక్ష పడేలా చేస్తామని ఆయన హెచ్చరించారు.ఇజ్జిన రాంబాబుకి న్యాయం జరిగే వరకూ వారి కుటుంబానికి తమ "స్వతంత్ర జనతా పార్టీ(రిపబ్లిక్" అండగా నిలుస్తుందని బర్రే ఆనంద్ కుమార్ తెలియజేశారు. కేవలం ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి విధానాలను ఆధారంగా చేసుకొని మాత్రమే తను పార్టీ పోరాడదని, సమాజంలో ఉన్న అవినీతి పరులను మూలాల నుంచి పెకలించే పనిని చట్టబద్ధంగానే తాము చేస్తామని, రాజ్యాంగాన్ని చట్టాలను ఎదుర్కోవడానికి ఎమ్మార్వో, సీఐ ఇద్దరూ సిద్ధంగా ఉండాలని, వారికి శిక్ష పడేలా చేస్తామని బర్రె అనంద్ కుమార్ హెచ్చరించారు. సామాన్య ప్రజలకు బర్రే ఆనంద్ కుమార్ "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)సమావేశంలో బాధితులైన ఇజ్జిన రాంబాబు ఆమె భార్య శాంతి పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం



**మాజీ చైర్మన్ చుండ్రు ప్రకాష్...**

**మండపేట టౌన్...**

**విశ్వం వాయిస్ న్యూస్...**ఁఅభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అన్నారు. మండపేట 19వార్డు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ఇంటింటికి పర్యటించారు. ఈ ఏడాది కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చంద్రబాబు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉంగరాల రాంబాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు మచ్చ నాగు, కౌన్సిలర్ లు కాసిన కాశీ విశ్వనాథ్, కొవ్వాడ అప్పన బాబు,19వ వార్డ్ ప్రెసిడెంట్ నూనే వీర్రాజు చౌదరి, వల్లూరి వీర రాఘవ చౌదరి, వెంకట్రావు చౌదరి, రెడ్డి పుల్లాజీ చౌదరి, చెన్నం రాంబాబు, ఆకుల సత్యనారాయణ, ఈలి తాతాజీ, శెట్టి రవికుమార్, మనోజ్ కృష్ణ,పుచ్చకాయల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## లోకా మల్లేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజిక కార్యకర్త డాక్టర్ లోకా మల్లేశ్వరరావు కు తెలంగాణలోని త్యాగరాజ గానసభ కళా దీక్షితులు హాల్ నందు గుడ్ సమారిటన్ థియెలాజికల్ సెమినరి యూనివర్సిటీ వారు అంతర్జాతీయ మనం ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును గుడ్ సమారిటన్ థియెలాజికల్ సెమినరి యూనివర్సిటీ ప్రముఖులు మరియు అంతర్జాతీయ మనం ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ చక్రవర్తి , వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్బారావు, డాక్టర్ సులోచన దేవి ఇతర ప్రముఖులు చేతులు మీదగా డాక్టరేట్ అందించడం జరిగింది . డాక్టర్ లోకా మల్లేశ్వరరావు గత 12 సంవత్సరాలుగా సామాజిక మరియు రాజకీయ సేవలు చేయడం ,పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ చేయడం,రక్తదానం చేయుట మరియు సకాలంలో రక్తం ఏర్పాటు చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలు సంస్థలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు, పలు రంగాలలో రాణిస్తున్నందుకుగాను 20 అవార్డులు పైగా అవార్డులు పొందిన డాక్టర్ లోకా మల్లేశ్వరరావు కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయడం జరిగింది అన్నారు .డాక్టర్ లోకా మల్లేశ్వరరావు కు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నందుకు హౌసింగ్ బోర్డు కాలనీ గ్రామ ప్రజలు, రాజానగరం నియోజకవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్ సమారిటన్ థియెలాజికల్ సెమినరి యూనివర్సిటీ సభ్యులు, మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి, శ్రీరాములు,వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్బారావు,విజయవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం,మెర్ల శ్రీనివాస్,సురేష్ యాంకర్ అర్చన, వివిధ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

**-అంతర్వేదిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు**




**సఖినేటిపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ జులై 12:** కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో వివిధ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, సతీష్ బాబు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే వృద్ధులకు పెన్షన్ రూ. 3 వేల నుండి రూ. 4 వేలకు పెంచారని తెలిపారు. తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ. 15 వేలు అందించామని చెప్పారు. మహిళలకు దీపం -2 పథకం వెంటనే అమలు చేశామని చెప్పారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్ పథకం అమలులోకి వస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తాడి సత్యనారాయణ, అంతర్వేదిపాలెం పుల్లయ్య, బత్తిన గంగాధర్, సలాది దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరాజు కుటుంబానికి

**అండగ కార్పెంటర్, వడ్రంగి అసోసియేషన్ .**

**అమలాపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్**

**అమలాపురం రూరల్ మండలం కామనగరువు లో నివాసం ఉంటున్న**



వడ్రంగి పని చేసుకొంటు జీవనం కోనసాగిస్తున్నాడు దురదృష్టవశాత్తు తను నివాసం ఉంటున్న ఇల్లు అగ్ని కి ఆహుతి అయింది దానితో వారి కుటుంబం వీదిన పడింది ఈవిషయం తెలిసిన వారి తోటి కార్మికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పంటర్ వడ్రంగి అసోసియేషన్ హెచ్ 195 రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరవల్లి చినబాబు ఆధ్వర్యంలో , కటింగ్ మిషన్, పేపర్ మిషన్, డ్రిల్ మిషన్ తో బాటు 25 కేజీల బియ్యం, నిత్యవసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ శీలం నరసింహ శెట్టి, అమలాపురం యూనియన్ ప్రెసిడెంట్ కుడిపూడి త్రిమూర్తులు , దంగేటి రామకృష్ణ సభ్యులు పాటి వెంకటరామయ్య, కుడిపూడి గోపాలకృష్ణ, రామకృష్ణ, వాసం శెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి
జిల్లా ఎడిషన్

ఆదివారం 13 జూలై 2025
www.viswamvoice.com





## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఐటీడీఏ పీఓ సుడిగాలి పర్యటన



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ లో గోదావరి వరద పెరుగుతున్న సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కూనవరం మరియు వి ఆర్ పురం మండలంలోని వివిధ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ సందర్శించడం జరిగినది. మొదట పీఓ కుటూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ సందర్శించి అక్కడ ప్రస్తుతం ఉన్న మందులు వరస క్రమంలో స్వయంగా చెక్ చేయటం జరిగినది. అదేవిధంగా ఈ సంవత్సరం గోదావరి శబరి వరదలకు డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉంచాలని డిప్యూటీ పుల్లయ్య గారిని ఆదేశించారు. రేగులపాడు, అభిచర్ల, లింగాపురం, కూటూరు, పేదర్లూరు మరియు చిన్నూరు, కొండరాజు పేట పంచాయితీల జనాభాకు వరద సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది అని మరియు అదే విధంగా కుటూరు కు జెనరేటర్ ను త్వరలో ఏర్పాటు చేయటం జరుగుతుంది అని చెప్పినారు. కుటూరు ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం ద్వారా అత్యవసర సమయంలో సమాచారం చేరవేయడానికి ఉపయోగపడుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. పరిసరాలను గమనించిన ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పి ఆసుపత్రి ఆవరణలో పరిసరాలను వెంటనే శుభ్రం చేయాలని సదరు విలేజ్ రెవెన్యూ అధికారి వారిని ఆదేశించడం జరిగినది. కుటూరు గ్రామంలో ఉన్న %+జజ% గోడౌన్ లో ముందస్తుగా బియ్యం స్టాక్ ఉంచి 5 పంచాయతీలకు వరద సమయంలో పంపిణీ చేయటం కోసం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల వారిని ఆదేశించడం అయినది. తదుపరి చిన్నూరు గ్రామం నందు ఉన్న ఒపెన్ ఏరియాలో ఉన్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను సందర్శించడం జరిగినది అక్కడ ప్రజా ప్రతినిధులు తో మాట్లాడుతూ వారు అడిగిన అదనపు బోర్స్, సోలార్ లైట్లు, బియ్యం అడ్వాన్స్ స్టాక్ మరియు రోడ్లు వంటి వాటి గురించి చర్చించడం జరిగినది. తరువాత వెలుగు గోడౌన్ కోతులగుట్ట లో సందర్శించి అడ్వాన్స్ స్టాక్ పెట్టాలని పౌర సరఫరాల వారిని ఆదేశించడం జరిగినది. కోతులగుట్ట నందు ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు సందర్శించి ఫ్లడ్ సమయంలో కావలసిన సదుపాయాలు గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ కొరత ఉన్నదని సూపరింటెండెంట్ వారు చెప్పగా అడ్డతీగల మరియు చింతూరు నుండి ఇద్దరు డాక్టర్లు ను నియమించడం జరుగుతుంది అని చెప్పినారు.పైడి గూడెం నందు రిజర్వ్ ఫారెస్ట్ ఒపెన్ ఫీల్డ్ ఏరియా లో ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ పరిశీలించడం జరిగినది. ఈ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ నందు ఒక 800 నుండి 1000 కుటుంబాలు నివాసం ఉండవచ్చు అని, ఇక్కడ ఒకటి లేదా రెండు హ్యాండ్ బోర్స్ అవసరం ఉంది అని అసిస్టెంట్ ఇంజనీర్, చెప్పినారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల అనుమతితో బోర్స్ ఏర్పాటు చేయటం జరుగుతుంది అని చెప్పినారు. తహసీల్దార్, కూనవరం మండలం కార్యాలయంలో కంట్రీ బోట్స్ ఓనర్స్ తో ప్రాజెక్టు అధికారి సమావేశం అయి వారు వరద సమయంలో సమర్ధవంతంగా పని చేయటానికి వారికి కావలిసిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పురం మండలంలోని రేఖపల్లి ను సందర్శించి స్టాకు తనిఖీ చేయటం జరిగినది. రేఖపల్లి లో ఏర్పాటు చేసుకున్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను పరిశీలించి త్వరలో బరకలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అక్కడే ఉన్న గోడౌన్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా షీట్స్ ఏర్పాటు చేస్తాము అని పేర్కొన్నారు. తదుపరి అన్నవరం బ్రిడ్జి నందు ఈ సంవత్సరం బ్రిడ్జి కి ఇరు వైపుల రాడ్స్ తో పెద్ద పెద్ద రోప్స్ ఏర్పాటు చేస్తాము అని ఇది ఏర్పాటు చేయటం వలన వర్షపు నీరు బ్రిడ్జి మీద పారుతున్నపుడు జనం బ్రిడ్జి దాటటానికి వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. పెద్ద మట్టపల్లి గ్రామం లో ఉన్న వైద్య ఉప కేంద్రం లో వరద ల సమయంలో తగినంత మందులు మరియు ఒక డాక్టర్ ను ఉంచాలని డిప్యూటీ నీ ఆదేశించారు. ఈ ఉపకేంద్రంకు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఒక ఫ్రిడ్జ్ ను మంజూరు చేసినారు. అదేవిధంగా కన్నాయిగూడం టూ చింతరేగుల పల్లి మరియు తుస్టివారిగూడెం టు గూడెం రోడ్ బ్లాక్ పాయింట్స్ స్వయంగా చూసి అక్కడ పోలీస్ డిపార్ట్మెంట్ వారిని పెట్టించడం జరిగినది. అలాగే వరద కు సంబంధించిన సమాచారం ఈ సంవత్సరం నుండి మీడియా మరియు ఇతర వాట్సప్ గ్రూపు లో అందించడం జరుగుతుంది అని చెప్పినారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, బాల కృష్ణ రెడ్డిగారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఏటపక, మురళి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్, చింతూరు, శ్రీనివాస్ తహశీల్దార్, కూనవరం, సరస్వతి , తహసిల్దార్, పురం , జగన్నాథం ఎంపీడీవో, కూనవరం, ఇమ్మాన్యూలు ఎంపీడీవో, పురం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సీసీ టూ ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు

## రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలి...

సిఐ పి దొర రాజు...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలని మండపేట రూరల్ సిఐ పి దొర రాజు అన్నారు. మండపేట మండలం ద్వారపూడి లో శనివారం ఆటో డ్రైవర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ ప్రదిప్తి పాల్గొన్నారు. రూరల్ ఎస్ ఐ వి కిషోర్ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణం చేయరాదని, యూనిఫారం తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానితులు ఆటో లో ప్రయాణిస్తూ ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# లాయర్ తిరుమలరావును అరెస్టు చేయాలి

-మాల మహానాడు నాయకుల డిమాండ్

-డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలో న్యాయవాదిగా పనిచేస్తున్న ఎస్సీ మాల కులానికి చెందిన సాధనపల్లి సతీష్ ను సామాజిక మాధ్యమంలో వాట్సాప్ గ్రూపులో వేధిస్తూ అవమానపరుస్తూ ఇబ్బందికరంగా మెసేజ్లు పెట్టిన లాయర్ తిరుమలరావును వెంటనే అరెస్టు చేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలియజేశారు. అనంతరం మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు శెట్టి రాజారత్నం , అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి బుయ్యన వీరబాబు , తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహిళ నాయకురాలు మద్దేటి జయ , కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శెట్టి జయమ్మ , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.


# జరా భద్రం... నకిలీ విజిలెన్స్ ఆఫీసర్స్...

**తిరుపతి :** తిరుపతి జిల్లాలో నకిలీ ఆఫీసర్స్ ముఠా గుట్టు రట్టయింది. విజిలెన్స్ అధికారులమంటూ రంగంలోకి దిగిన ఫేక్ ఆఫీసర్స్.. కరప్షన్ ఆఫీసర్ టార్గెట్‌గా వ్యూహం పన్నారు. నలుగురు ముఠాగా ఏర్పడి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను టార్గెట్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎంచుకొని కథ నడిపించే ప్రయత్నం చేశారు. ఏలూరుకు చెందిన కాశి విశ్వేశ్వరయ్య, తిరుపతికి చెందిన నరేంద్ర తోపాటు తెలంగాణకు చెందిన సంతోష్, సంశుద్దీన్‌లు ఫేక్ విజిలెన్స్ అధికారులమంటూ ముఠాగా ఏర్పడి దందా కొనసాగించారు. ఇందులో భాగంగానే గాజుల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే భూపతి అనే వీఆర్‌ఓను టార్గెట్ చేశారు. వడమాలపేట మండలం ఎస్వీపురం వీఆర్వోగా పనిచేస్తున్న భూపతిని బ్లాక్ మెయిల్ చేశారు. గాజుల మండలంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న భూపతి ఇంటికి వచ్చి హడావుడి చేసిన ముఠా రూ.5 లక్షలు డిమాండ్ చేసింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఏసీబీకి రిపోర్టు పంపబోతున్నామని బెదిరించింది. అరెస్ట్ చేస్తున్నామంటూ తుపాకీతో బెదిరించారు.గత నెల 28న ఉదయం 6గంటలకే భూపతి ఇంటికి చేరుకున్న ముఠా.. అతడిపై బెదరింపులకు పాల్పడింది. వచ్చింది అధికారులని నమ్మిన వీఆర్వో భూపతి అరెస్ట్ చేస్తారని భయపడి అడిగినంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే రూ .5 లక్షలు డిమాండ్ చేసిన గ్యాంగ్‌కు రూ.1.50 లక్షల నగదు ఇచ్చి పంపించాడు. మిగిలిన డబ్బు ఇచ్చేందుకు కొంత సమయం కావాలని కోరాడు. ఆ తర్వాత డబ్బు కోసం ముఠా సభ్యులు పదేపదే ఫోన్లు చేయడంతో భూపతికి అనుమానం వచ్చింది. ఈ మేరకు ఈ నెల 5న గాజులమండ్యం పోలీసులను ఆశ్రయించాడు. భూపతి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ముఠాపై కన్నేశారు. కదలికలను కనిపెట్టారు. అసలు అధికారులు కాదని ఫేక్ టీంగా గుర్తించి.. తూకివాకం వద్ద నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 1.26 లక్షల నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రచ్చగా మారుతున్న మామిడి ధర

**తిరుపతి :** మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైత కు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి.చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది.ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది.ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది.చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

## ఘనంగా వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**వేమూరు విశ్వం వాయిస్ న్యూస్** భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంపని రవి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గం వరుకూటి అశోక్ బాబు తనయుడు వరికుటి గౌతం ఆధ్వర్యంలో జంపన రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యన్నం సురేష్ మరియు జంగం వాసులు పూల బుకేతో ను శాలువాలతో జంపని రవి ని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం వాసు, యన్నం సురేష్,శోటి వేణు,యలవర్తి ప్రవీణ్, శౌంఠి నాగబాబు,బోర్ర చలపతి,జంపని వెంకటేశ్వరరావు, సొంటి నాగార్జున,సూరపనేని వెంకటేశ్వరరావు శోటి సాయి తదితరులు పాల్గొన్నారు

## లైంగిక వేదింపులకు పాల్పడిన నలుగురు కీచకులను కఠినంగా శిక్షించాలి

పీ.డీ.ఎస్.యూ, పీ.వై.ఎల్ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్





**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్:-** కాకినాడ రంగారాయ మెడికల్ కాలేజీలో పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేదింపులకు పాల్పడిన నలుగురు కీచకులను వెంటనే సస్పెండ్ చేసి,పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ,పీవైఎల్ ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ,పీవైఎల్ రాష్ట్ర నాయకుడు వి.భీమ శంకర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళలు,విద్యార్థినులు రక్షణ లేని పరిస్థితుల్లో జీవిస్తున్నారని,పాఠశాలల నుంచి కళాశాలల వరకూ భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.లైంగిక వేధింపులు, మానభంగాలు,హత్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో అంటెండెంట్‌గా పనిచేస్తున్న వాడ్రేవు కళ్యాణ్ చక్రవర్తి,బోడే జిమ్మీ రాజు,సరిపల్లి గోపాల్ కృష్ణ,కొప్పిశెట్టి వీర వెంకట సత్యనారాయణలు 50 మందిని వివిధ కాలేజి విద్యార్థినులను అసభ్యంగా తాకిన ఘటన దారుణమని,నిందితులపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి దుర్మార్గపు చర్యలతో విద్యా వ్యవస్థ పరువు పోతుందని,ఇలాంటి నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించకపోతే మరింత మంది విద్యార్థినులు బలైపోతారని అన్నారు. ఈ ఘటన పై సమగ్ర దర్యాప్తు ప్రభుత్వం జరిపించి,నిందితులు పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైళ్లు రాకుండా అడ్డుపడుతున్న ట్రావెల్స్... వృధాగా మారిన కోచింగ్ డిపో...

**విజయవాడ :** స్వప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టడం విజయవాడ రాజకీయానికే చెల్లుతుంది. అన్నీ సిద్ధంగా ఉన్నా వందే భారత్ రైలును మంజూరు చేయకుండా స్థానిక రాజకీయం అడ్డ పడుతోంది. ఏడాదిన్నర క్రితమే వందే భారత్ ర్యాక్ మెయింటెయినెన్స్ డిపో సిద్ధమైనా, సాంకేతిక సమస్యలు, రైళ్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.స్వప్రయోజనాల ముందు ప్రజల సమస్యలు, అవసరాలు పట్టవని విజయవాడ రాజకీయం రుజువు చేసింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు తమకు వందే భారత్ రైళ్లను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుంటే విజయవాడ కేంద్రంగా నడిచే రాజకీయం మాత్రం రైళ్లు రాకుండా అడ్డ పడుతున్నాయి. ఎప్పుడో రావాల్సిన వందే భారత్‌కు ఆటంకాలు సృష్టిస్తున్నాయి.విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్స్ లేవు. పైనుంచి వచ్చే రైళ్లలో విజయవాడ కోటా పెద్దగా ఉండదు. దీంతో టిక్కెట్లు దక్కడం దాదాపు అసాధ్యం. దీంతో విజయవాడ బెంగుళూరు మధ్య ట్రావెల్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రావెల్స్ బస్సులు బెంగుళూరుకు నడుస్తుంటాయి. సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల మధ్యలో విజయవాడ వారధి నుంచి పెద్ద సంఖ్యలో బెంగుళూరుకు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. 12 -13 గంటల ప్రయాణ సమయమైనా ఈ బస్సుల్లో టిక్కెట్లకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది.విజయవాడ నుంచి బెంగుళూరుకు వందే భారత్ రైలు వస్తే ట్రావెల్స్ వ్యాపారానికి గండి పడుతుంది. ప్రస్తుతం ఉన్న 13-14 గంటల ప్రయాణం 9 గంటలకు తగ్గిపోతుంది. ఇప్పటికే రైళ్ల రాకపోకల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేశారు. గత మేలోనే వందే భారత్‌కు పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ జూన్‌లో మొదలు కావాల్సిఉంది. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.వందే భారత్‌కు రైల్వే బోర్డు అనుమతించగానే ట్రావెల్స్ వ్యాపారులు రాజకీయ నేతల్ని ఆశ్రయించారు. తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఒత్తిడి చేయడంతో వందే భారత్‌కు అనుమతి రాలేదు. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను విజయవాడలో చేశారు.విజయవాడ నుంచి బెంగుళూరు వందే భారత్ జాప్యం కావడంపై రైల్వే వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక రాజకీయాలే కారణంగా తెలుస్తోంది. ఈ ఏడాది రైల్వే బడ్జెట్ రూపకల్పన సమయంలో జీఎంతో ఏపీకి చెందిన ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ల వారీగా అందరి నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ క్రమంలో బెంగుళూరుకు డైరెక్ట్ రైళ్ల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావనకు రావడంతో దానిని పక్కన పెట్టాల్సిందిగా ప్రజా ప్రతినిధులు సూచించడంతో రైల్వే అధికారులు విస్తుబోయారు.విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. విజయవాడ మీదుగా ప్రయాణించే ఇతర జోన్ల రైళ్లలో డివిజన్ కోటా సీట్లు ఉండవు. దీంతో విజయవాడ నుంచి బెంగుళూరు వెళ్లాలనుకునే సగటు ప్రయాణికులకు సీట్లు దక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా విజయవాడ నుంచి బెంగుళూరుకు డైరెక్ట్ ట్రైన్ వేయకపోవడానికి ట్రావెల్స్ రాజకీయమే కారణమని రైల్వే వర్గాలు స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వ్యాపారాన్ని కాపాడేందుకే ప్రజా ప్రతినిధులు కొత్త రైళ్లను రాకుండా అడ్డుపడుతున్నట్టు తెలుస్తోంది. సుదీర్ఘ ప్రయత్నాలు, రైల్వే అధికారుల చొరవతో కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడిపేందుకు రైల్వే శాఖ అనుమతించినా మళ్లీ రాజకీయం అడ్డుపడింది.

వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు కొద్దినెలల క్రితమే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12-14 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు నుంచి ఐదు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.

# తెల్లశనగలు తింటే.. బరువు, షుగర్.. రెండూ తగ్గుతాయట!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్లు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

# ఈ మాత్రలు వేసుకుంటున్నారా?



ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన సర్వసాధారణ సమస్యలు. వీటిని తగ్గించుకునేందుకు చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఈ పరిశోధన ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపింది. ఈ మందుల వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన అనేవి సాధారణ సమస్యలుగా మారాయి. ఈ సమస్యలను అధిగమించడానికి చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల నిర్వహించిన ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ఒక ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఇది ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపుతోంది. ఆందోళన, నిద్రలేమి సమస్యలకు వాడే కొన్ని రకాల మందులు పెరిఫెరల్ న్యూరోపతి అనే తీవ్రమైన నరాల వ్యాధికి కారణం కాగలవని ఈ అధ్యయనం సారాంశం. పెరిఫెరల్ న్యూరోపతి అంటే మెదడు, వెన్నుపాము వెలుపల ఉన్న నరాల వ్యవస్థకు నష్టం కలగడం. ఈ నరాలు చేతులు, కాళ్ళకు, ఇతర శరీర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ఈ నరాలు దెబ్బతిన్నప్పుడు, తిమ్మిర్లు, మంట, నొప్పి, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో, ఇది తీవ్రమైన శారీరక అంగవైకల్యానికి దారితీస్తుంది. ఈ పరిశోధన కోసం శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో వ్యక్తుల ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. నిద్ర, ఆందోళనకు మందులు వాడుతున్న వారిలో పెరిఫెరల్ న్యూరోపతి వచ్చే ప్రమాదం గణనీయంగా అధికం అని గుర్తించారు. మందుల మోతాదు, వాడిన సమయం పెరిగే కొద్దీ ప్రమాదం కూడా పెరుగుతుందని అధ్యయనం తెలియజేసింది. ఈ పరిశోధన ప్రజలకు ఒక తీవ్రమైన హెచ్చరిక. నిద్రలేమి లేదా ఆందోళనతో బాధపడేవారు స్వీయ వైద్యం మానుకోవాలి. తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలి. వారు సూచించిన చికిత్సా పద్ధతులను అనుసరించాలి. మందుల వాడకం అవసరమైతే, వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. దీర్ఘకాలిక వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి. జీవనశైలి మార్పులు, యోగా, ధ్యానం లాంటివి నిద్రలేమి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ అధ్యయనం వెలుగులో, నిద్ర, ఆందోళన మందుల వాడకం పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్!



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ ఖ, జ, దీ5, దీ6, జు వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

# బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది?



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది.
అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ +× మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.

# ఇవి తింటే రక్తహీనతకు చెక్!



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. నడక, యోగా రెండూ ఈ లక్ష్యాన్ని చేరుకోగలవు. అయితే, ఏది మెరుగైనది? వాటి ప్రయోజనాలు ఏమిటి? అనే సందేహాలు సాధారణమే. ఈ రెండింటి మధ్య తేడాలు, వాటిని మీ దినచర్యలో ఎప్పుడు, ఎలా చేర్చుకోవచ్చు అన్న వివరాలను ఇప్పుడు చూద్దాం. మీ ఆరోగ్యానికి ఏది సరైనదో ఎంచుకోడానికి ఇది మీకు సహాయపడుతుంది. శరీరానికి అత్యవసరమైన పోషకాలలో ఐరన్ ఒకటి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ రవాణాకు కీలకం. ఐరన్ లోపం వల్ల రక్తహీనత, అలసట, బలహీనత లాంటి సమస్యలు వస్తాయి. మాంసాహారులకు ఐరన్ తేలికగా లభిస్తుందని చాలామంది భావిస్తారు, కానీ శాకాహారులకు కూడా ఐరన్ పుష్కలంగా అందించే ఆహారాలు చాలా ఉన్నాయి. వాటిని మీ దైనందిన ఆహారంలో చేర్చుకుంటే, ఐరన్ లోపాన్ని సమర్థవంతంగా నివారించవచ్చు. ముఖ్యంగా, ఆకుకూరలు ఐరన్‌కు అద్భుతమైన మూలం. పాలకూర, బచ్చలికూర, మెంతికూర లాంటివి ఐరన్ తో పాటు విటమిన్లు, ఖనిజాలు కూడా అందిస్తాయి. ఇవి శరీరానికి బలాన్ని చేకూర్చి, రక్తహీనతను నివారిస్తాయి. పప్పు ధాన్యాలు కూడా ఐరన్‌తో నిండి ఉంటాయి. కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు లాంటివి ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. వీటిలో ఫైబర్, ప్రోటీన్లు కూడా అధికంగా ఉంటాయి. గింజలు, విత్తనాలు కూడా ఐరన్ సమృద్ధిగా అందిస్తాయి. నువ్వులు, గుమ్మడి గింజలు, చియా సీడ్స్, అవిసె గింజలు, జీడిపప్పు, బాదం లాంటి వాటిలో ఐరన్ అధికం. వీటిని స్నాక్స్ లా తినవచ్చు లేదా వంటలలో చేర్చుకోవచ్చు. చిక్కుళ్ళు కూడా మంచి ఐరన్ వనరులు. రాజ్మా, చోలే, బ్లాక్ బీన్స్ లాంటివి ఐరన్ తో పాటు ఫైబర్ ను కూడా అందిస్తాయి. వీటితో పాటు, బంగాళాదుంపలు, పుట్టగొడుగులు, డార్క్ చాక్లెట్, టోఫు (సోయా పనీర్), ఎండు పండ్లు ముఖ్యంగా ఖర్జూరం, ఎండు (ద్రాక్ష) వంటివి కూడా ఐరన్ ను అధికంగా కలిగి ఉంటాయి. ఐరన్ శరీరం శోషించుకోవడానికి విటమిన్ సి చాలా అవసరం. కాబట్టి, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలతో పాటు నిమ్మకాయ, నారింజ, ఉసిరి వంటి విటమిన్ సి ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవడం తెలివైన పని. ఈ శాకాహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఐరన్ లోపం బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చు.

# వేముల రోహిత్ మరణాన్ని రాజకీయ లబ్ధికోసం వాడుకోవడం సిగ్గుచేటు



**హైదరాబాద్ :** వేముల రోహిత్ మరణాన్ని రాజకీయ లబ్ధికోసం వాడుకోవడమే కాకుండా, ఆ అంశాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారిపై తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గ చర్య అని బిజెపి తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ విమర్శించారు. శనివారం ఎస్సీ మోర్చా జాతీయ నాయకులూ వేముల అశోక్ తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు. వేముల రోహిత్ మరణాన్ని రాజకీయ లబ్ధికోసం వాడుకోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయాలకు సంకేత మన్నారు..భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నేతృత్వంలో, పార్టీ కుటుంబం మొత్తం కలిసి కింద స్థాయి నుంచి ప్రజల మద్దతుతో కష్టపడి ఎదిగిన రామచందర్ రావుని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఒక ప్రజా న్యాయంతో కూడిన, గౌరవప్రదమైన నిర్ణయమని బిజెపి తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్అన్నారు.డిప్యూటీ సీఎం పదవిలో ఉండి ప్రభుత్వాన్ని నడపలేక, ప్రజలకు హామీలు నెరవేర్చలేకపోతున్న భట్టి విక్రమార్క గారు బిజెపి నాయకులపై ఆరోపణలు చేయడం దౌర్భాగ్యమని విమర్శించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు తన స్థాయిని మరిచి మాట్లాడటం బాధాకరమన్నారు. అనంతరం వేముల అశోక్ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తిని పీసీసీ అధ్యక్షుడిగా చేసి, ఇప్పుడు సీఎం పీఠానికి చేర్చిన కాంగ్రెస్ పార్టీకి నైతికత గురించి మాట్లాడే అర్హతే లేదు. ఇతర పార్టీ నాయకులపై నిందలు మోపే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న అవినీతి నాయకుల గురించి ఆలోచించుకోవాలి.రాంచందర్ రావు నక్సలైట్ బెదిరింపులు, దాడులు ఎదుర్కొని తీవ్ర గాయాలపాలైన వ్యక్తి. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి. అలాంటి నాయకుడిని విమర్శించడం తగదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు..భట్టి విక్రమార్క ఇతర పార్టీల నాయకులపై నిందలు మోపేముందు..నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్ మీద ఉన్న సోనియాగాంధీ, రాహుల్ గాంధీని తొలగించమని డిమాండ్ చేయాలన్నారు.. ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడైన రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేయాలి.కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత అందరూ మోసపోయారు. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ సరిగ్గా అమలు కాలేదు. ప్రజల మద్దతుతో బిజెపి ఎదుగుతుంది. కాంగ్రెస్ నేతలు మాట్లాడే ప్రతి అసత్యానికి ప్రజలే సమాధానం చెబుతారు.రాష్ట్ర ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు. వడ్డీ చెల్లింపులకే అప్పులు తెచ్చే స్థితికి తీసుకువచ్చారు. రాష్ట్రం ఆర్థికంగా విఫలమైందనే సత్యాన్ని ప్రజలు గమనిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన తీరును, కాంగ్రెస్ నాయకుల మాయ మాటల వెనుక కుట్రలను బహిర్గతం చేయడంలో బిజెపి ఎస్సీ మోర్చా సిద్ధంగా ఉందన్నారు.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గత, ప్రస్తుత చరిత్రను, రాష్ట్ర ప్రభుత్వ విధాన వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేలా ఎస్సీ మోర్చా ఎల్లప్పుడూ ముందుండే దిశగా పనిచేస్తుందని వవ సందర్భంగా వారు వెల్లడించారు. ఈ సమావేశం లో కాంతి కిరణ్, మొగులయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖలు హాస్యాస్పదం

### బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీపై అధిష్టానం సంతృప్తిగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క పేర్కొనడం హాస్యాస్పదం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాయలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ వాస్తవానికి 19 నెలల పాలనలో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగకపోయినా, అధిష్టానం మాత్రం సంతృప్తిగా ఉందట. కారణమేంటంటే వాళ్లకు కావాల్సిన వాటాలు, కోటాలు సకాలంలో, సరైన రీతిలో అందుతున్నాయి తప్పితే మరేం కాదు. దీన్ని చూసే కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రైజింగ్ అంటున్నట్లుగా ఉందన్నారు..ఇక్కడ అసలు ప్రశ్న ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? ప్రభుత్వ పనితీరు నిజంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందా? అనేది ముఖ్యం.ఇక కాంగ్రెస్ మంత్రుల పనితీరును పరిశీలిస్తే, ఇటీవలే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలంగాణకు వచ్చారు. మంత్రుల పనితీరు, అభివృద్ధి రిపోర్టులను పరిశీలించగా.. చాలా మంది మంత్రులు "బిలో పాస్" మార్కులతో ఉన్నారని అర్థమైందని తెలుస్తోందన్నారు. అంటే రాష్ట్ర మంత్రుల పనితీరు పూర్తిగా అసంతృప్తికరంగా ఉన్నట్టు వారికి బాగా అర్థమైంది.అందుకే ఢిల్లీ అధిష్టానం కాంగ్రెస్ మంత్రులను ఒక్కొక్కరిని పిలిపించి మాట్లాడుతోంది. ఈ సిరీస్‌లో భట్టి విక్రమార్క కూడా ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. ఇది తాను చేసిన పనితీరు, తన పదవి రక్షించుకునే ప్రయత్నం కిందే జరుగుతోందన్నది స్పష్టంగా అర్థమవుతోందని ప్రబాకర్ అన్నారు..అదే సందర్భంలో ఆయన "మేము కర్ణాటకలా పవర్ షేరింగ్ కోసం కాదు... టీం వర్క్‌తో పనిచేస్తున్నాం" అని చెప్పిన మాటలు దేనిని సూచిస్తున్నాయి? తన స్థానం కోల్పోకుండా కాపాడుకోవాలన్న ఆత్మరక్షణ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. అసలు విషయం ఏంటంటే పవర్ షేరింగ్ కాదు.. పర్సంటేజీల షేరింగ్ లో మాత్రమే కాంగ్రెస్ మంత్రులు నిమగ్నమయ్యారని ఆర్విమర్శించారు..తన పదవిని కాపాడుకోవడం కోసం సీఎం రేవంత్ కి సంకేతం పంపించి, మల్లికార్జున ఖర్గే దయాదాక్షిణ్యాల మీద భట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ప్రతి నెలా అప్పు లేకుండా పాలన ముందుకు కదలకపోవడం చూస్తుంటే? ఈ ప్రభుత్వం తార్కికంగా అప్పుల మీదే ఆధారపడి ఉందన్న విషయం స్పష్టమవుతోందన్నారు. ఆదాయ వనరుల పరంగా చూస్తే బీర్లు అమ్మడం, భూములు అమ్మడం అనే రెండు మార్గాలపైనే పూర్తి ఆధారపడుతూ? వాటినే తమ ఆర్థిక విధానంగా మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఏమనాలి?ఈ సంక్షోభకర ఆర్థిక పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎవరు కావాలో అంటూ వ్యాఖ్యలు చేయడం శోచనీయ మన్నారు. ఇంకా కాంగ్రెస్ మంత్రులు "తెలంగాణ రైజింగ్" అన్న నినాదాన్ని ఎక్కడికక్కడ ప్రచారం చేస్తుండటం చూస్తుంటే మరింత విచిత్రంగా ఉందన్నారు..

మంత్రుల ప్రతి పర్యటనలో ఇదే మాట, పత్రికా సమావేశాల్లో ఇదే తీరు, శాఖల ప్రణాళికల్లోనూ ఇదే తాలూకు ధ్వని వినిపిస్తోంది. పెట్టుబడులు వస్తున్నాయని, లక్ష్యాలు సెట్ చేసుకున్నామని చెప్పే మంత్రుల మాటల కంటే.. వాస్తవ పరిస్థితిని ప్రజలను చూసి అసహ్యించుకుంటున్నారు.అసలు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రైజింగ్ అంటున్నారు గానీ.. అసలు రైజింగ్ లో ఉన్న విషయాలు ఇవే..కల్తీ వ్యాపారాలు పెరిగిన విషయంలో రైజింగ్, కల్తీ మద్యం వల్ల మరణాల్లో రైజింగ్, రాష్ట్రాన్ని అప్పులతో నడిపించడంలో రైజింగ్, రైతుల ఆత్మహత్యల్లో రైజింగ్, హత్యలు, అక్రమాలు, ఏసీబీ కేసులు, అవినీతి విచారణల్లో నిర్లక్ష్యంలో రైజింగ్, మంత్రుల ఆస్తుల పెరుగుదలలో రైజింగ్, దానిపై విచారణలో నిర్లక్ష్యంలోనూ రైజింగ్..ప్రభుత్వ ఆస్తుల అమ్మకాలలో రైజింగ్, ఫోన్ ట్యాపింగ్‌లో రైజింగ్, పేపర్ల లీకేజీలో రైజింగ్, డ్రగ్స్ రాకెట్లు, మద్యం విక్రయాలు, భూకబ్జాల్లో రైజింగ్! ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకానికి నిదర్శనంఈ "రైజింగ్" అన్న పదానికి ఇప్పుడు ప్రజలు నూతన అర్థం కలిపేస్తున్నారు. అభివృద్ధి రైజింగ్ కాదు? అవినీతి, అపరాధాల రైజింగ్.ఇటీవల క్యాబినెట్ సమావేశానికి సంబంధించిన పత్రాలను మంత్రులే బయటకు లీక్ చేస్తామని ప్రకటించడం.. కాంగ్రెస్ ప్రభుత్వ అంతర్గత విభేదాల తీవ్రతను, పాలనా స్థాయిలో ఉన్న మోరల్ కరప్షన్‌ను బహిర్గతం చేసింది. ఈ విధంగా అన్ని రంగాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన దిగజారుతోంది. అయినా "అధిష్టానం సంతృప్తిగా ఉంది" అని భట్టి విక్రమార్క చెప్పడం చూస్తే? వాళ్ల సంతృప్తి ఈ 'రైజింగ్ అంశాల' పైనే అయి ఉండొచ్చునని అనిపిస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు తుది తీర్పునిచ్చే రోజు వస్తుంది. ఎవరు నిజంగా "రైజింగ్"లో ఉన్నారు? ఎవరు "డిపాజిట్ లాస్"లో ఉన్నారు? అనేది తేల్చిచెబుతారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు..

# ఫోర్త్ సిటీటూ అమరావతి... కొత్త జాతీయ రహదారి

తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్-పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది.ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు.అమరావతి-ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది.తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, తెలంగాణ ప్రభుత్వం అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఈ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు జరుగుతోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటైనర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు జరుగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపంలోనే డ్రైపోర్టు-మచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.ఈ ప్రతిపాదనలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని, రవాణాను మెరుగుపరచడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తే ఈ ప్రాజెక్టులు వేగవంతమయ్యే ఛాన్స్ ఉంది

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు బీరప్ప టెంపుల్ - అనంత సాగర్ - 32లక్షలుసీతా రామ చంద్ర స్వామి టెంపుల్ - రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం - రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని చెప్పారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మా గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయింది కనుక తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాల వారిని వెనుకబడిన తరగతిగా ఎప్పుడు మారుస్తారని ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం

### కల్తీ కల్లు ఘటన బాధాకరం : మంత్రి జూపల్లి



**వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు ఘటన చోటు చేసుకోవడం బాధాకరం. ఈ ఘటనకు బాధ్యులైన ఎక్సైజ్ అధికారిని సస్పెండ్ చేశాం . కల్లు దుకాణాలను సీజ్ చేయడం జరిగింది . నిందితులను వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు . కల్తీ కల్లు ఘటనలను ఉపేక్షించేది లేదని అన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది . దీన్ని అరికట్టడానికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది . గౌడ సోదరుల సంక్షేమం, జీవన ఉపాధి కోసం పెద్ద ఎత్తున ఈత, తాటి చెట్లను నాటే కార్యక్రమం చేపడుతాం .ప్రభుత్వ స్థలాల్లో, కాల్వ గట్లపై ఈత, తాటి చెట్లను నాటుతాం. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి ఎక్సైజ్ శాఖకు అదనపు నిధులు కేటాయించాలని కోరతాం . ఈత, తాటి ఉప ఉత్పత్తులైన నీరా లాంటి వాటి విక్రయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం. మాదక ద్రవ్యాలు జీవితానికి, సమాజానికి ప్రమాదకరం. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం.త్వరలోనే రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహిస్తాం. నిందితులపై కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపి చేతులు దులుపుకోవడం ఒక్కటే సరిపోదని అన్నారు.

## బాసరలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్



**నిర్మల్ :** శనివారం నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ ×శ్రీ సరస్వతి దేవి ఆలయంలో, తెలంగాణ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనంతో పాటు, రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం దేవిని ప్రార్థించారు.అనంతరం, దేవస్థాన ప్రాంగణంలో ×పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన× చేశారు. ఇందులో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకోసం సౌకర్యాల విస్తరణ, క్యూలైన్లు, నీటి వసతులు, వీధి దీపాలు, టాయిలెట్లు వంటి పలు మౌలిక వసతుల పనులు ప్రారంభించారు.



# యువతులు పక్కాగా తెలుసుకోవాల్సినవి

యువతులకు మొదటి రుతుస్రావం (పీరియడ్) వారి జీవితంలో ఒక ముఖ్యమైన సహజ పరిణామం. ఇది 9 నుండి 16 సంవత్సరాల మధ్య ప్రారంభం అవుతుంది. ఈ సమయంలో చాలామంది అమ్మాయిలకు, తల్లిదండ్రులకు అనేక సందేహాలు, అపోహలు ఉంటాయి. ఎటువంటి భయాలు లేకుండా ఈ దశను ఎదుర్కోవడానికి, పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు, అలాగే ఎదురయ్యే శారీరక, మానసిక మార్పులపై సరైన అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం. యువతులకు మొదటి రుతుస్రావం, లేదా మెనార్చే, వారి జీవితంలో ఒక ముఖ్యమైన పరిణామం. ఇది సాధారణంగా 9 నుండి 16 సంవత్సరాల మధ్య ప్రారంభమవుతుంది. ప్రతి అమ్మాయి శారీరక ఎదుగుదలలో ఇదొక సహజ ప్రక్రియ. దీని గురించి సరైన అవగాహన, తప్పుడు అపోహలు లేకపోవడం చాలా ముఖ్యం. రుతుస్రావం అంటే ఏమిటి? ప్రతి నెలా గర్భాశయం గర్భధారణకు సిద్ధంగా ఉంటుంది. గర్భం రానప్పుడు, గర్భాశయం లోపలి పొర విచ్ఛిన్నమై రక్తం రూపంలో శరీరం నుండి బయటకు వస్తుంది.

# ఈ అలవాట్లు ఉంటే వ్యాధులే దరి చేరవంట



35 సంవత్సరాల వయస్సు తర్వాత, పురుషులలో చిరాకు, అలసట, బలహీనత, బరువు పెరగడం, ఒత్తిడి లేదా ఏకాగ్రత లేకపోవడం వంటివి వ్యాధుల వంటివి వెంటాడుతాయి.. కాబట్టి, శరీరం అలాంటి సంకేతాలను ఇస్తుంటే, జాగ్రత్తగా ఉండాలి. నేటి బిజీ లైఫ్‌స్టైల్‌లో పురుషులు తమ కెరీర్, కుటుంబం, బాధ్యతలలో మునిగిపోతారు.. వారు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం మర్చిపోతారు. అది ఇంటి బాధ్యతలు అయినా.. ఆఫీసు పని ఒత్తిడి అయినా.. ఇంకే పని అయినా.. పురుషులు తమ ఆరోగ్యం కంటే ఎక్కువగా పనిపైనే దృష్టి పెడుతుంటారు.. ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా తీవ్రమైన లక్షణాలు కనిపించే వరకు ఆరోగ్యాన్ని కూడా విస్మరిస్తారు. కానీ మంచి ఆరోగ్యం దీర్ఘమైన – సంతోషకరమైన జీవితానికి పునాది అని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. 35 సంవత్సరాల వయస్సు తర్వాత, పురుషుల శరీరంలో హార్మోన్ల మార్పులు, జీవక్రియలో క్షీణత – మానసిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు పెరగడం ప్రారంభిస్తాయి. చిరాకు, అలసట, బలహీనత, బరువు పెరగడం, ఒత్తిడి లేదా ఏకాగ్రత లేకపోవడం వ్యాధుల సంకేతాలు కావచ్చు. కాబట్టి, శరీరం అలాంటి సంకేతాలను ఇస్తుంటే.. జాగ్రత్తగా ఉండాలి. చిరాకు, అలసట, బలహీనత, బరువు పెరగడం, ఒత్తిడి లేదా ఏకాగ్రత లేకపోవడం – ఇవి కేవలం బిజీ జీవితానికి సంకేతాలు మాత్రమే కాదు.. మీ జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం.. మీరు పెద్దయ్యాక ఫిట్‌గా ఉండటానికి అలాంటి కొన్ని అలవాట్లను మీ దినచర్యలో భాగంగా చేసుకోవాలి. అటువంటి పరిస్థితిలో, వయస్సుతో పాటు మీ ఆరోగ్యాన్ని పూర్తిగా జాగ్రత్తగా చూసుకునే కొన్ని మంచి అలవాట్లను సకాలంలో అలవర్చుకోవడం ముఖ్యం.. అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. మొదటి, అతి ముఖ్యమైన అలవాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం.. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, జాగింగ్ చేయడం, సాగదీయడం లేదా తేలికపాటి వ్యాయామాలు చేయడం వల్ల గుండె ఆరోగ్యం, కండరాల బలం – మానసిక ప్రశాంతత పెరుగుతాయి. మీరు ఆఫీసులో గంటల తరబడి కూర్చుంటే, ఇది మరింత ముఖ్యమైనది. ఎందుకంటే శారీరక నిష్క్రియాత్మకత (కదలికలు లేకపోవడం) ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. మరో ముఖ్యమైన అలవాటు ఏమిటంటే సమతుల్య – సకాలంలో ఆహారం తీసుకోవడం.. చాలా మంది పురుషులు పని ఒత్తిడి కారణంగా సమయానికి తినరు లేదా జంక్ ఫుడ్ తో కడుపు నింపుకోరు.. దీనివల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించవు.. ప్రోటీన్, ఫైబర్ – ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే అల్పాహారంతో రోజును ప్రారంభించండి. రోజంతా నీరు త్రాగండి. మీ ఆహారంలో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, గింజలను చేర్చుకోండి. మూడవ అలవాటు నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం.. నిద్ర విశ్రాంతి ఇవ్వడమే కాకుండా, శరీరాన్ని మరమ్మతు చేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ప్రతిరోజూ కనీసం 7–8 గంటల పాటు గాఢ నిద్ర తీసుకోండి. నిద్ర కోసం ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించడానికి ప్రయత్నించండి. మొబైల్ చూడటం లేదా రాత్రి చివరి వరకు పని చేయడం అనే అలవాటు మీ నిద్ర నాణ్యతను పాడు చేస్తుంది. నాల్గవ ముఖ్యమైన అలవాటు ఏమిటంటే ఒత్తిడిని అర్థం చేసుకోవడం మరియు దానిని సరిగ్గా నిర్వహించడం. పురుషులు తరచుగా తమ భావోద్వేగాలను అణచివేసుకుంటారు.. దీని కారణంగా లోపల ఒత్తిడి పెరుగుతూనే ఉంటుంది. దీనిని సకాలంలో ఆపకపోతే, అది అధిక రక్తపోటు, నిరాశ – గుండె జబ్బులకు కారణమవుతుంది. ఐదవ అతి ముఖ్యమైన అలవాటు ఏమిటంటే ప్రతి సంవత్సరం ఆరోగ్య తనిఖీ చేయించుకోవడం.. మీరు ఫిట్‌గా ఉన్నా లేకపోయినా, మీ రక్తపోటు, చక్కెర, కొలెస్ట్రాల్, కాలేయం – మూత్రపిండాలను సంవత్సరానికి ఒకసారి తనిఖీ చేసుకోవాలి. వ్యాధిని సకాలంలో గుర్తించడం వల్ల చికిత్స సులభతరం అవుతుంది. అనేక తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు.

# బాల్యంలో భావోద్వేగ వేధింపులు.. శరీరం, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



బాల్యం సంతోషంగా ఉండాలి. కానీ, భావోద్వేగ వేధింపులు పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. శారీరక గాయాలు లేకున్నా, ఈ వేధింపులు వారి మనస్సు, భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపి, నమ్మకాన్ని దెబ్బతీస్తాయి, శరీరంతో వారి సంబంధాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి, పెద్దయ్యాక అనేక సమస్యలకు కారణమవుతాయి. బాల్యంలో భావోద్వేగ వేధింపులు: జీవితాంతం వెంటాడే నీడ బాల్యం అమాయకత్వం, ఆనందాలతో నిండి ఉండాలి. కానీ, కొంతమంది పిల్లలు భావోద్వేగ వేధింపులకు గురవుతారు. శారీరక గాయాలు కనిపించకపోయినా, ఈ వేధింపులు వారి మనస్సుపై, భవిష్యత్తుపై తీవ్రమైన, దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. ఇది వారి నమ్మకాన్ని దెబ్బతీసి, శరీరంతో వారి సంబంధాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి, పెద్దయ్యాక కూడా అనేక సమస్యలకు కారణమవుతుంది. భావోద్వేగ వేధింపులు అంటే పిల్లలను తరచుగా విమర్శించడం, అవమానించడం, తిరస్కరించడం, బెదిరించడం లేదా నిర్లక్ష్యం చేయడం. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లలను తమ భావోద్వేగ అవసరాలను తీర్చకుండా నిరోధించడం కూడా ఇందులో భాగం. ఇలాంటి వాతావరణంలో పెరిగే పిల్లలు తమను తాము నిందించుకుంటారు. వారిలో ఆత్మగౌరవం తగ్గిపోతుంది. నమ్మకంపై ప్రభావం: బాల్యంలో భావోద్వేగ వేధింపులకు గురైన పిల్లలు ఇతరులను నమ్మడానికి కష్టపడతారు. వారికి భద్రతా భావం లోపిస్తుంది. సంబంధాలలో వారికి నిరంతరం అనుమానం ఉంటుంది. ఇది స్నేహాలు, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తు భాగస్వామ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వారు ఎవరినీ పూర్తిగా విశ్వసించలేరు. ఇది ఒంటరితనానికి దారి తీస్తుంది. శరీరంపై ప్రభావం: భావోద్వేగ వేధింపులు శరీరంపై కూడా ప్రభావం చూపుతాయి. ఇలాంటి అనుభవాలున్నవారు తమ శరీరాన్ని అంగీకరించలేకపోవచ్చు. వారిలో బాడీ ఇమేజ్ సమస్యలు, అనాసక్త భావన పెరుగుతాయి. కొంతమంది తమ కోపాన్ని లేదా ఒత్తిడిని నియంత్రించుకోలేక, ఆత్మహత్యా ప్రయత్నాలు లేదా స్వీయ-హానిని ఆశ్రయించవచ్చు. దీర్ఘకాలిక ఒత్తిడి శారీరక ఆరోగ్య సమస్యలకు, రోగనిరోధక శక్తి బలహీనపడటానికి కారణం కాగలదు. మానసిక ఆరోగ్యంపై ప్రభావం: డిప్రెషన్, ఆందోళన, పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్, వ్యక్తిత్వ లోపాలు వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు బాల్యపు భావోద్వేగ వేధింపులు బలమైన కారణాలు. అలాంటి పిల్లలు పెద్దయ్యాక కూడా తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడంలో ఇబ్బంది పడతారు. ఈ సమస్యలను అధిగమించడానికి థెరపీ, కౌన్సెలింగ్ చాలా అవసరం. కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతు కూడా కీలకం. పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం, ప్రేమ, మద్దతు అందించడం మన సామాజిక బాధ్యత.

# రోజూ 10 నిమిషాలు వెనక్కి నడిస్తే..



సాధారణ నడక లాభదాయకం. కానీ, వెనక్కి నడవడం (రెట్రో వాకింగ్) మరింత అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. రోజుకు కేవలం పది నిమిషాలు వెనక్కి నడవండి, మీ శారీరక, మానసిక ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుంది. ఇది కీళ్ల నొప్పిని తగ్గిస్తుంది, మెదడు పనితీరును కూడా అద్భుతంగా పెంచుతుంది. రోజువారీ వ్యాయామాలలో నడక ఒక భాగం. అయితే, వెనక్కి నడవడం (రెట్రో వాకింగ్) సరికొత్త ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కేవలం శరీరానికి మాత్రమే కాదు, మెదడుకు కూడా అనేక విధాలుగా మేలు చేస్తుందని అంటున్నారు. రోజుకు పది నిమిషాలు వెనక్కి నడవడానికి కేటాయిస్తే, ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. వెనక్కి నడవడం వల్ల కీళ్ళపై ఒత్తిడి తగ్గుతుంది. ముఖ్యంగా మోకాళ్ళ నొప్పితో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరం. ఇది కీళ్ళ చుట్టూ కండరాలను బలోపేతం చేస్తుంది. మోకాలి నొప్పిని తగ్గించగలదు. అలాగే, ఇది సమతుల్యతను (బ్యాలెన్స్) బాగా మెరుగుపరుస్తుంది. ముందుకు నడిచేటప్పుడు మనం చూస్తూ నడుస్తాం. కానీ వెనక్కి నడిచేటప్పుడు శరీరం అదనపు సమన్వయాన్ని కోరుకుంటుంది. ఇది శరీర సమతుల్య వ్యవస్థను చురుకుగా ఉంచుతుంది. వృద్ధులు తూలిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది కండరాలకు కూడా చాలా మంచిది. సాధారణ నడకలో కదలిక లేని కండరాలు వెనక్కి నడిస్తే చురుకుగా మారతాయి. ముఖ్యంగా పిరుదులు, తొడ కండరాలు మరింత బలోపేతం అవుతాయి. ఇది మెదడు పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. వెనక్కి నడవడం వల్ల మెదడుకు కొత్త సవాళ్ళు ఎదురవుతాయి. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నైపుణ్యాలను పెంపొందిస్తుంది. అంతేకాక, వెనక్కి నడవడం వల్ల కేలరీలు మరింత ఎక్కువగా ఖర్చవుతాయి. సాధారణ నడక కంటే దీనికి ఎక్కువ శక్తి అవసరం. కాబట్టి, బరువు తగ్గాలనుకునేవారికి ఇది ఒక మంచి వ్యాయామం. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించి, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. వ్యాయామం వల్ల విడుదలయ్యే ఎండార్ఫిన్లు ఒత్తిడిని తగ్గిస్తాయి. మొత్తంగా, రోజువారీ జీవితంలో వెనక్కి నడకను భాగం చేసుకుంటే, శారీరక, మానసిక ఆరోగ్యం అద్భుతంగా మెరుగుపడుతుంది. ఈ సులభమైన వ్యాయామం మన దినచర్యలో చేర్చుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చు.

# అన్నం వండే ముందు బియ్యాన్ని నానబెడుతున్నారా?



బియ్యం నానబెట్టడం వల్ల అన్నం వండటానికి చాలా తక్కువ సమయం పడుతుంది. ప్రతి బియ్యం గింజ సమానంగా ఉడికి, అన్నం అంటుకోకుండా విడివిడిగా మారుతుంది. బియ్యం మెత్తగా ఉండటం వల్ల జీర్ణం సులభంగా అవుతుంది. అందుకే బియ్యం ఎక్కువగా తినేవారు వండే ముందు నానబెట్టాలని నిపుణులు చెబుతున్నారు. అన్నం వండే ముందు కనీసం తద్వారా మన శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. అంతేకాదు డయాబెటీస్ రాకుండా గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువ అవుతుంది. బియ్యం ఇలా నానబెట్టడం వల్ల పోషకాలు గ్రహిస్తాయని చెబుతున్నారు. బియ్యం నానబెట్టడం వల్ల త్వరగా అన్నం ఉడుకుతుంది. మెలోటినోన్ ఉత్పత్తికి కూడా ఇది ప్రేరేపిస్తుంది తద్వారా మంచి నిద్ర పడుతుంది. కనీసం 20 నిమిషాలు అయినా వండే ముందు బియ్యం నానబెట్టాలి. తద్వారా ఖనిజాలు, విటమిన్లు కూడా నీటిలో గ్రహించబడతాయి. ఆధునిక వ్యవసాయంలో వరి సాగులో ఎన్నో రకాల పురుగుమందులు వాడుతున్నారు. కాబట్టి, అన్నం వండేముందు బియ్యం నానబెట్టి, ఆ నీటిని వడపోయడం ద్వారా బియ్యం ఉపరితలంపై అంటుకుని ఉన్న కొన్ని రసాయనాలు, దుమ్ము వంటివి తొలగిపోతాయని చెబుతున్నారు. అన్నం వండేముందు బియ్యాన్ని నానబెట్టడం వల్ల షుగర్ ఉన్నవారికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నానబెట్టిన బియ్యం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచే.. ఎంజైమాటిక్ బ్రేక్‌డౌన్ ఏర్పడుతుంది. ఇది గ్లైసెమిక్ ఇండెక్స్? స్కోర్?ను తగ్గించడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు నిపుణులు. బియ్యం నానబెట్టి వండటం వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుందంటున్నారు నిపుణులు. అలాగే.. కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు కూడా దూరం అవుతాయని చెబుతున్నారు. అంతేకాకుండా.. బియ్యాన్ని నానబెట్టడం వల్ల ఆహారంలో పోషకాల శోషణ మెరుగుపడుతుందంటున్నారు.

# ఒక ఆడియో.. పలు ప్రశ్నలు



వారాల తరబడి వేచి ఉన్నాక, ప్రాథమిక దర్యాప్తు జరిగాక నివేదిక వెలువడితే ఆ విమానప్రమాద రహస్యాలు బయటికొస్తాయని అందరూ ఆశించారు. అయితే జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తాలూకు నివేదిక అందుకు భిన్నంగా మరిన్ని చిక్కుముడులు వేసేలా వెలువడటం అందర్నీ విస్మయానికి గురిచేస్తోంది. విమానం ట్యాక్సీ స్థలం నుంచి మొదలై రన్‌వేపై పరుగెత్తి ఆకాశంలోకి ఎగిరేదాకా పైలట్ల సంభాషణలు రికార్డయితే కేవలం ఒకటి, రెండు వాక్యాలు మాత్రమే పొడిపొడిగా దర్యాప్తులో ప్రస్తావించడం కొత్త అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆ వాక్యాలు కూడా పైలట్ల ప్రత్పవర్తనను ప్రశ్నించేలా, వారి అంకితభావంపై అనుమానాలు రేకెత్తించేలా ఉన్నాయి. ఫ్యూయల్ స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్‌ను మరో పైలట్ అడగటం చూస్తుంటే మొదటి పైలట్ ఉద్దేశపూర్వకంగానే స్విచాఫ్ చేశాడనే అనుమానం రేకెత్తుతోంది. అయితే తాను స్విచాఫ్ చేయలేదని అతని కరాఖండీగా చెప్పడం, వెనువెంటనే ఇద్దరూ స్విచ్ ఆన్‌కు ప్రయత్నించడం చూస్తుంటే ఆ స్విచ్‌లలోనే ఏవైనా మెకానిక్, ఎలక్ట్రిక్ లోపాలు ఉండొచ్చనే అనుమానాలూ బలపడుతున్నాయి. అయితే స్విచింగ్ వ్యవస్థలో లోపాలు ఉన్నాయో లేదో ప్రాథమిక నివేదికలో పేర్కొనకపోవడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. అయితే స్విచాఫ్ చేయడాన్ని గమనించి పైలట్ ఇంకొరిని ప్రశ్నించాడా ? అనేది తేలాల్సి ఉంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ప్రతీకార చర్యల్లో భాగంగా సరిహద్దు సమీప రాష్ట్రాల గగనతలాలపై ఎగిరే విమానాల కోఆర్డినేట్స్‌ను మార్చి, కూల్చేసేందుకు పాక్ సైబర్ దాడులను యత్నిస్తోందన్న కథనాల నడుమ ఈ నివేదిక విడుదలైంది. అయితే ఫ్యూయల్ స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ప్రశ్నించిన పైలట్ పేరును నివేదికలో బహిర్గతం చేయకపోవడం వెనుక ఆంతర్యమేముందని పలువురు నిపుణులు ప్రశ్నిస్తున్నారు. పైలట్‌ల పూర్వచరిత్రపై కూపీలాగేందుకు, ఆ దిశగా దర్యాప్తు సజావుగా సాగాలని ఉద్దేశంతోనే వాళ్ల ఐడెంటిటీనీ ప్రభుత్వం బయటపెట్టలేదనే వాదనను అంతర్జాతీయ మీడియా తెరమీదకు తెచ్చింది. అయితే పైలట్లను ఈ నివేదిక ఎక్కడా తప్పుబట్టకపోవడం విశేషం.

అలా అని ఇది పూర్తిగా మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్య కారణంగా జరిగిందనీ పేర్కొనలేదు. ప్రభుత్వం ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయని మాత్రమే ప్రస్తావించి అక్కడితో ముగించింది. కానీ ప్రజల్లో మాత్రం కొత్త ప్రశ్నల పరంపరకు పరోక్షంగా నాంది పలికింది. స్విచ్‌లను పొరపాటున ఆఫ్ చేశారా? లేదంటే స్విచింగ్ లోపాలా అనేది నివేదిక స్పష్టంగా పేర్కొనలేదు. దీంతో అసలు కారణం ఏమిటనే మిస్టరీ అలాగే మిగిలిపోయింది.

**మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యలే కారణమా?**

విమానం సెకన్ల వ్యవధిలో నేలరాలడానికి మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యలే కారణమై ఉంటాయని పలువురు అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కడే పైలట్ ఈ రెండు ఫ్యూయల్ స్విచ్‌లను ఒకేసారి ఆఫ్ చేయడం అసాధ్యమని కెనడాకు చెందిన విమాన ప్రమాదాల దర్యాప్తు అధికారి ఒకరు వెల్లడించారు. "ఫ్యూయల్ స్విచ్‌లను పొరపాటున ఆన్, ఆఫ్ చేయడం అంత సులభంకాదు. వీటికి లీవర్%–%లాక్‌లు ఉంటాయి. స్విచ్‌ను ఆన్ లేదా ఆఫ్ చేయాలంటే మొదటగా అక్కడున్న లీవర్‌ను పైకి లాగాల్సి ఉంటుంది. 1950వ దశకం నుంచే ఈ భద్రతా ఫీచర్ ఉంది. ఇవికాకుండా ప్రొటెక్టివ్ గార్డ్ బ్రాకెట్స్ అనేవి కూడా ఉంటాయి. పొరపాటున స్విచ్‌లు ఆన్/ఆఫ్ కాకుండా వాటిని ఈ బ్రాకెట్లు నిరోధిస్తాయి. ఈ లెక్కన ఒక్క చేతితో రెండు స్విచ్‌ల లీవర్‌లను ఒకేసారి పైకిలాగడం అసాధ్యం. పొరపాటున లాగారని భావించినా ఒకేసారి రెండింటినీ ఎవరూ లాగరు. ఈ లెక్కన వాటి పొజిషన్‌ను మార్చకపోయినా మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యల కారణంగా వాటి పొజిషన్ మారి ఉంటుంది"అని ఆ నిపుణుడు వివరించారు.

**737 మోడల్‌లో లాకింగ్ ఫీచర్‌లో సమస్యలు!**

బోయింగ్ 737 రకం విమానాల్లో అమర్చిన ఫ్యూయల్ స్విచ్‌లకు లాకింగ్ వ్యవస్థ సరిగా అనుసంధానం కాలేదన్న అంశం తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ స్పెషల్ ఎయిర్‌వర్తీ ఇన్ఫర్మేషన్ బులెటిన్‌ను 2018 డిసెంబర్‌లో విడుదలచేసింది. అందులో బోయింగ్ 737లోని ఫ్యూయల్ స్విచ్‌లతో లాకింగ్ ఫీచర్ సరిగా అనుసంధానం కావట్లేదని, అత్యవసర సమయాల్లో పనిచేయకపోవచ్చని, ఎప్పటికప్పుడు చెక్‌చేసుకుంటే మంచిదని సంస్థ తన అడ్వైజరీలో పేర్కొంది. అయితే ఈ సిఫార్సును ఏ విమానసంస్థ అయినా పట్టించుకుందో లేదో ఎవరికీ తెలీదు. అయితే ఇదే స్విచ్ డిజైన్‌ను బోయింగ్ 787%–%8 రకం విమానాల్లోనూ ఉపయోగించారు. అహ్మదాబాద్‌లో కూలిన వీటీ%–%ఏఎన్‌బీ విమానం ఈ రకానికి చెందినదే. అందుకే మీ వద్ద ఉన్న ఈ రకం విమానాలను స్వీయ తనిఖీ చేసుకుంటే బాగుంటుందని సిఫార్సుచేసింది. అయితే తనిఖీలకు ఎయిర్‌ఇండియా ఒప్పుకోలేదని తెలుస్తోంది.

**మొత్తం ఆడియో ఎందుకు బయటపెట్టలేదు?**

నువ్వెందుకు స్విచ్ ఆఫ్ చేశావని ఒక పైలెట్‌ను మరో పైలట్ అడగడం, నేను ఆఫ్‌చేయలేదని అతను బదులివ్వడం తప్పితే మరే ఇతర ఆడియో వివరాలు బహిర్గతం చేయకపోవడం సైతం అనుమానాలకు తావిస్తోందని నిపుణులు వ్యాఖ్యానించారు. "విమానం ట్యాక్సీ స్థలం నుంచి మొదలై రన్‌వే అటు కొనకు చేరుకుని రన్‌వేపై ప్రయాణించి, గాల్లోకి లేచి, కూలిపోయే చిట్టచివరి సెకన్ దాకా ఇద్దరు పైలట్ల మధ్య జరిగిన సంభాషణ మొత్తం రికార్డ్ అయింది. అలాంటప్పుడు మొత్తం ఆడియోను విడుదలచేస్తే నిపుణులు విశ్లేషించి ప్రమాదంపై ఓ అంచనాకు రాగలరు. వాళ్ల పరస్పర మాటలు, వాగ్వాదం లాంటివి వినగల్గితే స్విఛ్‌లు ఆఫ్ కావడం అనేది మానవతప్పిదమా? ఉద్దేశపూర్వకమా? లేదంటే అవి పాడైపోవడంతో పనిచేయడం మానేశాయా? అనేవి స్పష్టంగా తెలుస్తాయి"అని అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ పీటర్ గోయెల్జ్ చెప్పారు.

**ఏమిటీ ఇంధన స్విచ్‌లు**

విమానంలో ఇంజన్లకు సరఫరా చేసే ఇంధనాన్ని కాక్‌పిట్‌లోని 'ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్'లతోనే నియంత్రిస్తుంటారు. టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో ఇవే అత్యంత కీలకం. ఇంజన్ విఫలమైతే మాన్యువల్‌గా రీస్టార్ట్, లేదా షట్‌డౌన్ చేయడానికి వీటిని ఉపయోగిస్తారు. టేకాఫ్ సయయంలో స్విచ్‌లను అచేతనావస్థలో (ఆఫ్ చేసి) ఉంచడం అత్యంత అసాధారణమని నిపుణులు చెబుతున్నారు. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి ఇదే కారణం కావొచ్చని అంచనా వేస్తున్నారు. నివేదికపై పైలట్ల సంఘం తీవ్ర అభ్యంతరం నిష్పాక్షికంగా సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ ముంబై: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు జరిగిన తీరు, నివేదికలో ప్రస్తావించిన కొన్ని అంశాలు పైలెట్లదే తప్పు అనే అర్థం గోచరించేలా ఉన్నాయని భారతీయ ఎయిర్‌లైన్ పైలెట్ల సంఘం(ఏఎల్‌పీఏ) వ్యాఖ్యానించింది. నివేదికపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. నిష్పాక్షికంగా సమగ్ర దర్యాప్తు కొనసాగించాలని ఏఎల్‌పీఏ అధ్యక్షుడు కెప్టెన్ శ్యామ్ థామస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. "పైలెట్లదే తప్పు అని తేల్చేలా దర్యాప్తు జరుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ప్రాథమిక దశలోనే ఇలాంటి నిర్ణయానికి రావడం విచారకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పైగా దర్యాప్తులో ఇంత గోప్యత ఎందుకు? ఇంత కీలకమైన కేసు దర్యాప్తు బృందంలో పైలట్ల రంగం నుంచి నిపుణులకు చోటివ్వకపోవడం శోచనీయం. కనీసం పరిశీలకులుగా అయినా పైలట్ల సంఘ ప్రతినిధులకు అవకాశం కల్పించాలి. అప్పుడే దర్యాప్తులో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటాయి. ఫ్యూయల్ స్విచ్ గేట్స్ వంటి కీలక మెకానికల్, ఎలక్ట్రిక్ ఉపకరణాల వ్యవస్థలో లోపాలు ఉండొచ్చని ఆరోపణలున్నాయి. అవి సరిగా ఉన్నదీ లేనిదీ విమానం బయల్దేరే ముందే తనిఖీలు చేశారా? ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌ల పొజిషన్లు మారడం సైతం ప్రమాదానికి కారణం కావచ్చని అమెరికాలోని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. భారత్‌లో దర్యాప్తు జరుగుతుండగా, ప్రాథమిక దర్యాప్తు నివేదిక అధికారికంగా విడుదల కాకముందే అందులోని అంశాలు ఎలా లీకయ్యాయి?" అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.

**ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో సమస్య ఉందా?**

"విమానంలో ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ అనేది కీలకం. ఈ ప్రమాదం విషయంలో ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ పాత్ర ఏమిటి అనేది ఎక్కడా పేర్కనలేదు. పైలట్ ప్రమేయం లేకుండా ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో సమస్య కారణంగా ఫ్యూయల్ స్విచ్ పొజిషన్ మారిందా లేదా అనేది తెలియల్సి ఉంది. ఒకవేళ అదే జరిగితే ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ స్తంభించిపోవడం అనే అంశంపై తీవ్రంగా దృష్టిసారించాల్సిందే"అని భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో మాజీ దర్యాప్తు నిపుణుడు కెప్టెన్ కిశోర్ చింతా అన్నారు. "ఇంజిన్లు ఆగిపోవడంతో వెంటనే మొదటి ఇంజిన్‌ను స్టార్ట్ చేసేందుకు పైలట్లు ప్రయత్నించారు. అది నెమ్మదిగా శక్తిని అందుకుంటోంది. రెండో ఇంజిన్‌నూ స్టార్ట్‌చేశారు. అది మరింత నెమ్మదిగా శక్తిని అందుకుంటోంది. పైలట్లు దురుద్దేశంతో ఇంజిన్లను ఆఫ్ చేస్తే మళ్లీ ఆన్ చేయాల్సిన అవసరం వాళ్లకు లేదు. కానీ వాళ్లు వెంటనే ఆన్ పొజిషన్‌కు మార్చారు. విమానాన్ని తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈ లెక్కన స్విచాఫ్‌లో వాళ్ల ప్రమేయం లేదని ఊహించుకోవచ్చు"అని మరో నిపుణుడు వ్యాఖ్యానించారు. ఈ విమానంలో ఫ్యూయల్ స్విచ్‌లు గతంలో ఏమైనా పాడయ్యాయా? రిపేర్ చేశారా? కొత్తవి బిగించారా? అనే వివరాలు నివేదికలో లేకపోవడం సైతం ఫ్యూయల్ స్విచ్‌ల నాణ్యతపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

# అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

**ఢిల్లీ:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేంట్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ వ్యాఖ్యలు చేశారు. తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే. మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం. విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు. నివేదికపై మేము వారితో సమన్వయం చేసుకుంటున్నాం. తుది నివేదికలు త్వరలో వస్తాయని మేము ఆశిస్తున్నా. అనంతరం, ఒక నిర్ణయానికి వచ్చే వీలు ఉంటుంది. పైలట్లు, సిబ్బంది పరంగా ప్రపంచంలో మనకు అత్యంత అద్భుతమైన శ్రామిక శక్తి ఉంది. ఇది నేను నిజంగా నమ్ముతున్నాను. పైలట్లు, సిబ్బందే విమానయాన పరిశ్రమకు వెన్నెముక' అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఏఏఐబీ మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నివేదికలో.. ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు రిపోర్టులో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్లు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయెల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి. టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే క్రాష్‌ల్యాండ్ అయినట్లు తెలిపింది. ఈ మేరకు కాక్‌పిట? వాయిస్‌లో పైలట్ సంభాషణ రికార్డు అయినట్టు చెప్పుకొచ్చింది. ఇదే సమయంలో ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. అలాగే, ప్రమాదానికి ముందు విమానాన్ని ఎలాంటి పక్షి సైతం ఢీకొట్టలేదని వెల్లడించింది.



## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ దొందూ దొందే

తిరువనంతపురం



కేరళలో సీపీఎం నేతృత్వంలోని అధికార ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ కూటములు రెండూ అవినీతిని పెంచి పోషించాయని, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ) వంటి జాతి వ్యతిరేక శక్తులకు నెలవుగా మార్చాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని ఎన్‌డీయే మాత్రమే కేరళ ప్రగతికి బాటలు వేయగలదని చెప్పారు. శనివారం తిరువనంతపురంలో భాజపా రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు. దక్షిణాదిని బలోపేతం చేయకుండా వికసిత భారతాన్ని సాధించడం సాధ్యం కాదని, దానిలో కేరళ అభివృద్ధి ముఖ్యమైనదని అన్నారు. ముఖ్యమంత్రిని కలిగి ఉండటానికే కాకుండా వికసిత కేరళానికి కేంద్రంగా భాజపా రాష్ట్ర కార్యాలయం ఉండేలా చూడటం ముఖ్యమని చెప్పారు. కేంద్రం 2022లోనే పీఎఫ్ఐని, దాని అనుబంధ సంస్థల్ని నిషేధించినా కేరళ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీపీఎంకు దాని కార్యకర్తల అభివృద్ధే తప్ప రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం కాదన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉన్న అస్సాం, త్రిపుర వంటి రాష్ట్రాల్లో కూడా భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, తమిళనాడులో కూడా అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

## ఈ నెల 15న శుభాంశు శుక్లా రాక



న్యూఢిల్లీ

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో సహచరులతో కలిసి పరిశోధనల్లో నిమగ్నమైన భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా పునరాగమనానికి సమయం ఆసన్నమైంది. ఆయన ఈ నెల 14న ఐఎస్ఎస్ నుంచి బయలుదేరి, 15వ తేదీన భూమిపైకి చేరుకోబోతున్నారు. శుభాంశు శుక్లాతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్, స్లావోజ్ ఉజ్‌నాన్స్కీ–విస్నివ్‌స్కీ, టిబోర్ కపు భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4.35 గంటలకు ఐఎస్ఎస్ నుంచి వేరుపడతారని(అన్‌డాకింగ్), అనంతరం క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో భూమి దిశగా ప్రయాణం సాగిస్తారని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'ఒక ప్రకటనలో వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరంలో భూమిపై అడుగు పెడతారని తెలియజేసింది. శుభాంశు శుక్లాతోపాటు ఇతర వ్యోమగాములు భూమికిపైకి తిరిగివచ్చిన తర్వాత వారం రోజులపాటు క్వారంటైన్‌లో ఉంటారు. సైంటిస్టులు వారికి భిన్నరకాల పరీక్షలు నిర్వహిస్తారు. భూవాతావరణానికి పూర్తిస్థాయిలో అలవాటు పడిన తర్వాత వ్యోమగాములు బాహ్య ప్రపంచంలోకి వస్తారు. స్పేస్‌ఎక్స్ యాగ్జియం%–%4 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు గత నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సంగతి తెలిసిందే.

## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి

దిల్లీ

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పనపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. శనివారం నిర్వహించిన రోజ్‌గార్ మేలాలో అధికారులు 51 వేల నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. "సంక్షేమ పథకాల ద్వారా మా ప్రభుత్వం పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించింది. 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్లు అందించింది. రూఫ్‌టాప్ సోలార్ వంటి కార్యక్రమాలతో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది. 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. భారతదేశానికి తయారీ రంగం అతిపెద్ద బలం. గత 11 ఏళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 5 రెట్లు పెరిగింది. మొబైల్ తయారీ యూనిట్లు దాదాపు 300కు చేరుకున్నాయి" అని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగ ఉత్పత్తులపై అనేక మంది గర్వంగా చర్చించుకుంటున్నారని అన్నారు. ఇటీవల తన 5 దేశాల పర్యటన గురించి మోదీ ప్రస్తావిస్తూ.. భారతదేశ ప్రజాస్వామ్య బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందన్నారు.

## 15న ఇండియాకు టెస్లా

**ముంబై :** మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ఢ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ. 8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

## మూడు నిమిషాల పాటకు రూ. 2కోట్లు



చాలా మంది హీరోయిన్ చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతు న్నారు. అలా వచ్చిన వారు ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021)తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పెళ్లి సందడి విజయం తర్వాత శ్రీలీలకు తెలుగు చిత్రాలలో పలు ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. పెళ్లి సందడి తర్వాత ధమకా సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం, నితిన్ రాబిన్ హుడ్ చిత్రాల్లో నటించింది. వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి కాస్త బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే కిరిటీ హీరోగా నటిస్తున్న జూనియర్ సినిమాలోనూ నటిస్తుంది. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఈ సాంగ్ కోసం రూ.2కోట్లు అందుకుంది ఈ చిన్నది.

## సంక్రాంతికి రఫ్ఫాడించడమే ఇక..!



మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర చిత్రంకి సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ లేవు. కాని దాని తర్వాత సెట్స్ పైకి వెళ్లిన అనీల్ రావిపూడి చిత్రానికి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్స్ సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ఈ సినిమా ఏ స్థాయిలో హైప్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మెగా అభిమానుల్లోనే కాకుండా, తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌పై వదంతులు జోరుగా వినిపిస్తున్నాయి. మెగాస్టార్ ఈ సినిమాలో తన అసలు పేరు 'శివశంకర్ వరప్రసాద్' పేరుతో పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సంక్రాంతి రిలీజ్ కావడంతో పండుగ నేపథ్యానికి తగ్గట్టుగా టైటిల్ ఉంటుందంటూ ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే డిఫరెంట్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఇంకా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ టైటిల్‌తో చిరు మంచి హిట్ కొట్టడం గ్యారెంటీ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాకి మరో హైలైట్.. విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్. ఇటీవలే ఈ విషయాన్ని వెంకటేష్ స్వయంగా ప్రకటించారు. చిరంజీవి పాత్ర డ్రిల్ మాస్టర్ శివశంకర్ వరప్రసాద్ అని తెలిసినప్పటి నుంచి వెంకటేష్ పాత్రపై కూడా ఆసక్తి పెరిగిపోయింది. ఇప్పటికే ముస్సోరిలో కీలక సీన్లు షూట్ కాగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఆగస్ట్ 22న చిరంజీవి బర్త్‌డే సందర్భంగా చిత్రబృందం భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. అదే రోజు టైటిల్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్ వీడియోను విడుదల చేయనున్నారట. అయితే దీనికి సంబంధించి భారీ వేడుకని ప్లాన్ చేస్తున్నారని, అలానే ప్రమోషనల్ కార్యక్రమాలని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీపై క్రేజ్ ఎలా ఉందంటే%‌ూ% షూటింగ్ పూర్తికాకముందే ఓటీటీ హక్కులు అమ్ముడుపోయాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో దాదాపు రూ. 55%-%60 కోట్ల మధ్య డీల్ క్లోజ్ చేసినట్టు ఫిల్మ్ నగర్ టాక్. చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై ఉన్న నమ్మకంతోనే ప్రైమ్ ఈ బిగ్ డీల్‌కు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుండగా, కేథరిన్ ట్రెసా, గణేష్, బలగం మురళీధర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు .. ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

## ఎద పరువాలతో అదితి బుధతోకి గ్లామర్‌షో అదుర్స్



## ఒకేసారి నాలుగు పాత్రల్లో అల్లు అర్జున్



ఇంటర్నెట్‌డెస్క్: అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. '%ూూ% 22' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. ఇందులో అల్లు అర్జున్ రోల్‌కు సంబంధించిన కొన్నిరోజులుగా కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయన రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారని మొదట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర వార్త సినీ ప్రియులను ముఖ్యంగా అల్లు అర్జున్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ మూడు తరాలకు చెందిన నలుగురు వ్యక్తుల పాత్రల్లో కనిపించనున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ మేరకు తాత, తండ్రి, ఇద్దరు కుమారులుగా ఆయన స్క్రీన్‌పై సందడి చేయనున్నారని టాక్. అట్లీ ఐడియాకు ఫిదా అయిన బన్నీ సైతం ఆయా లుక్స్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. మరోవైపు, హీరో లుక్స్‌కు సంబంధించి టీమ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ తాజాగా వచ్చిన కథనాలు నిజమైతే.. ఒక సినిమా కోసం విభిన్నమైన పాత్రల్లో అల్లు అర్జున్ నటించడం ఇదే తొలిసారి కానుండటం విశేషం. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఇది నిర్మితం కానుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్స్ నటించనున్నట్లు టాక్. అందులో ఒకరు దీపికా పదుకొణె అని టీమ్ స్పష్టతనిచ్చింది. మిగిలిన హీరోయిన్స్‌కు సంబంధించి జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక, భాగ్యశ్రీ బోర్సే పేర్లు వినిపిస్తున్నాయి. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది.ఖ

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com